www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -88 సోమవారం 13 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## పవన్‌కల్యాణ్‌కు శస్త్ర చికిత్స.. పరామర్శించిన చంద్రబాబు



**అమరావతిజూలై, 12, (ప్రజావినికిడి):**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను సీఎం చంద్రబాబు నాయుడు ముంబాయిలో పరామర్శించారు. భుజం నొప్పితో బాధపడుతున్న పవన్‌కల్యాణ్ శనివారం ముంబాయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్

మిగతా2లో...

## విజయవాడలో ఏడు ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి



**హైదరాబాద్‌జూలై, 12, (ప్రజావినికిడి):**నగరంలోని ఆటోనగర్‌లో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మరమ్మతుల కోసం మిగతా2లో...

## క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలు

● కేంద్రంలోని మోడీ సర్కారు పన్నాగాలు ● తొలి దశలో అస్త్ర మార్క్-2 క్షిపణులు! ● ఉత్పత్తి లక్ష్యాల భారం పేరిట బీడీఎల్ నిర్వీర్యం ● రక్షణ ఉత్పత్తుల డిమాండ్ పెరగడంతో కొత్త వ్యూహమంటూ అడ్డదారి ● బరిలో ఐకామ్, అదానీ, ఫోర్జ్, టాటా, మహీంద్రా ● ముమ్మాటికీ దేశభద్రతకు ముప్పే : రక్షణశాఖ మాజీ సైన్యాధిపతులు




# కొత్త ఓటర్లకు మరో పరీక్ష

- తల్లిదండ్రుల సర్ వివరాలు కోరుతున్న ఈసీ ఆన్‌లైన్ పోర్టల్

నిబంధనలు మార్చకుండానే ఫారం -6లో కొత్త షరతులు

కేంద్ర అధికారిక నోటిఫికేషన్ లేకుండానే మార్పులు

రాష్ట్రాలను బట్టి ఫారాల్లో మార్పులు చేస్తున్నారని సందేహాలు

పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న మాజీ ఎన్నికల అధికారులు






## కన్నీటి వీడ్కోలు

మైసూరులో అధికారిక లాంఛనాలతో

జానకమ్మ అంత్యక్రియలు పూర్తి

అంతిమయాత్రలో భారీగా పాల్గొన్న అభిమానులు

**మైసూరు,జూలై, 12, (ప్రజావినికిడి):** గానకోకిల ఎస్. జానకి అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. కర్నా టక ప్రభుత్వం జానకమ్మ అంత్యక్రియలను మైసూరులో అధికారిక లాంఛనాలతో జరిపించింది. ఆమె అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు. జానకమ్మ కోరిక మేరకు కణియనహుండి ఫామ్‌హౌస్‌లో కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు జరిపించారు. అభిమాని ఫామ్ హౌస్ లో అంత్యక్రియలు హెచ్.డి. కోటే తాలూకాలోని కనియనహుండి గ్రామంలో ఉన్న ఒక వ్యవసాయ క్షేత్రంలో సాయంత్రం జానకి అంత్యక్రియలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ మిగతా2,8లో.

## బీఆర్ఎస్ దెబ్బతో సర్కార్ గోదారి బాట..

● కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పరుగులు పెట్టిస్తున్న కేటీఆర్

● నేడు దేవాదులకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్

● నీటి విడుదలపై ప్రశ్నిస్తుండటంతో సర్కార్ ఉక్కిరిబిక్కిరి

**వరంగల్,జూలై, 12, (ప్రజావినికిడి):** బీఆర్ఎస్ దెబ్బతో కాంగ్రెస్ ప్ర భుత్వం దిగొచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 5న కన్నెపల్లిలో పర్యటించడం, గోదావరిలో నీళు న్నప్పటికీ రేవంత్‌రెడ్డి సర్కార్ ఉద్దేశపూర్వకంగానే దిగువకు విడిచిపెడుతున్నదనే విషయాన్ని కుండ బద్ధలు కొట్టినట్టు వెల్లడించడంతో ప్రభుత్వ పెద్దలు ఎట్టకేలకు గోదారి బాట పట్టారు. కానీ, కన్నెపల్లికి వెళ్లి గోదావరిని పరిశీలిస్తే తమ సర్కార్ నవ్వుల పాలవుతుందన్న భయంతో సోమవారం దేవాదుల ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించనున్నారు. ఐదు నెలల క్రితం బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు దేవాదుల ప్రాజెక్టులో భాగమైన దేవన్నపేట పంప్‌హౌస్‌ను పరిశీలించినప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇదేవిధం గా వ్యవహరించింది.



వరిరైతులను ఆదుకునేందుకు వెంటనే దేవాదుల పంపులను ఆన్ చేయాలని ఆ పర్యటన సందర్భంగా హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో మరుసటి రోజు తెల్లారే

మిగతా2లో...

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధణలో ప్రభుత్వం విఫలం: బిజెపి చీఫ్

**హైదరాబాద్‌జూలై, 12, ( (ప్రజావినికిడి):** కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన ఆదివారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ప్రభుత్వ చేతగానితనం వల్లే ఉత్తర తెలంగాణకు సాగు, తాగు నీరు అందడం మిగతా2లో...



## విశాఖకు జగన్..

గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను పరామర్శించనున్న వైసీపీ అధినేత

ఈ నెల 14న విశాఖకు వెళ్లనున్న జగన్

బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు పరామర్శ

ప్రభుత్వ వైఫల్యంపై తీవ్రస్థాయిలో మండిపడ్డ వైసీపీ నేతలు

సీఎం, డిప్యూటీ సీఎం మౌనంపై వైసీపీ విమర్శలు



**అమరావతిజూలై, 12, (ప్రజావినికిడి):**

వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నంలో పర్యటించనున్నారు. ఇటీవల సముద్రంలో జరిగిన పడవ ప్రమాదంలో గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కుటుంబాలను ఆయన పరామర్శించనున్నారు. ఈ నెల 14వ తేదీన జగన్ పర్యటన ఖరారైంది.ఈ పర్యటన వివరాలను వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆదివారం వెల్లడించారు. జూలై 14న ఉదయం 10:30 గంటలకు జగన్ విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారని, మిగతా2లో...

## పట్టిసీమకు నీళ్లు వదిలేందుకే మేడిగడ్డపై కుట్ర

● గురువు చంద్రబాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ ● ఇగో పక్కన పెట్టి తెలంగాణ రైతులను ఆదుకోండి ● ఎన్టీపీసీతో పాటు హైదరాబాద్‌కు తాగునీటి కష్టాలు తప్పవు : మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరిక



**హైదరాబాద్,జూలై, 12, (ప్రజావినికిడి):** పట్టిసీమకు నీళ్లు వదిలేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత రెండేండ్లుగా మేడిగడ్డకు మరమ్మత్తు చేయకుండా తాత్సారం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోటార్లు బంద్ పెట్టి, నీళ్లను కిందకు వదిలేస్తూ ఆంధ్రా ఆయకట్టుకు మేలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎల్‌నినో కరువు పరిస్థితుల్లో ప్రతి నీటి చుక్కా ముఖ్యమని నిపుణులు చెబుతున్న మాటలను సీఎం ఖాతరు చేయడం లేదన్నారు. ప్రస్తుతం గోదావరిలో పారుతున్న 50 వేల క్యూసెక్కుల వరదను కన్నెపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. దేవాదులలో 10 మోటార్లు ఉంటే 4 మాత్రమే నడుపుతూ.. 2,500 క్యూసెక్కులు ఎత్తాల్సిన చోట కేవలం 1,200 క్యూసెక్కులు మాత్రమే ఎత్తుతున్నారని ఆరోపించారు. ఫలితంగా వరంగల్, ధర్మసాగర్, పాలకుర్తిల్లో 75 శాతం చెరువులు ఎండిపోయాయని ఆందోళనమిగతా2లో...

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయానికి భూమిపూజ



# కొత్త ఓటర్లకు మరో పరీక్ష

**న్యూఢిల్లీ,జూలై, 12, (ప్రజావినికిడి):** కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారి కోసం ఉపయోగించే ఫారం-6లో ఎన్నికల సంఘం (ఈసీ) కొర్రీ పెట్టింది. ఎలాంటి చట్టపరమైన సవరణలు లేకుండా, నిబంధనలను మార్చకుండా కొత్త డిక్లరేషన్‌ను చేర్చింది. ఆ ఫారంలో దరఖాస్తుదారుడితో పాటు వారి తల్లిదండ్రుల పేర్లు, 2002 ఓటర్ల జాబితాలో వారి పేర్లు ఉన్నాయా లేదా అనే వివరాలు భర్తీ చేయాలని కోరుతున్నది. అయితే ఈ మార్పునకు అవసరమైన చట్టబద్ధ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఓ ఆంగ్ల దినపత్రిక ప్రధాన కథనాన్ని ప్రచురించింది. ఫారం -6 ను 18 ఏండ్లు పూర్తి చేసుకున్న వారు, భారత పౌరసత్వం పొందిన వారు, గతంలో ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడిన వారు మళ్లీ నమోదు చేసుకోవడానికి ఉపయోగిస్తారు. అయితే కొత్త ఓటర్లను ఆదిలోనే కట్టడి చేసే ప్రక్రియలో భాగంగా కేంద్రం ఆ దరఖాస్తులో కొత్త సమాచారాన్ని కోరుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం తన 'ఈసీఐనెట్' ఆన్‌లైన్ పోర్టల్‌లో పారం-6 నింపే సమయంలో 'జె', 'కె' విభాగాల మధ్య కొత్త డిక్లరేషన్ భాగాన్ని చేర్చారు. ఇందులో దరఖాస్తుదారుడు.. 1.నా పేరు గత సర్ ఓటర్ల జాబితాలో ఉంది, 2. నా తండ్రి, తల్లి, తాత, అమ్మమ్మ పేరు గత సర్ జాబితాలో ఉంది. 3. నా పేరు గానీ, నా తల్లిదండ్రుల పేరు గాన్ గత సర్‌లో లేదు అంటూ ఈ మూడు ఎంపికల్లో ఒకదానిని తప్పనిసరిగా ఎంచుకోవాల్సి వస్తోంది. మొదటి రెండు ఎంపికల్లో ఏదైనా ఎంచుకుంటే.. సంబంధిత అసెంబ్లీ



నియోజ కవర్గం, పోలింగ్ బూత్ నంబర్, సీరియల్ నంబర్ వంటి వివరాలను కూడా నమోదు చేయాలని పోర్టల్ కోరుతోంది. అయితే, ఈ వివరాలు లేకపోతే మూడో ఎంపికను మాత్రమే ఎంచుకునే అవకాశం ఉంది. కానీ అలా ఎంపిక చేస్తే తర్వాత ఏమవుతుందనే విషయంపై పోర్టల్ ఎలాంటి వివరణ లేదు. ఆన్‌లైన్ ఫారం-6లో ఈ కొత్త డిక్లరేషన్ కనిపిస్తున్నప్పటికీ... అదే పోర్టల్‌లో డౌన్‌లోడ్ చేసుకునే ప్రింటెడ్ ఫారం-6లో మాత్రం ఈ కొత్త భాగం లేకపోవడం గమనార్హం. ఈ కొత్త నిబంధన బీహార్, అసోం మినహా సర్ పూర్తయిన, ప్రస్తుతం కొనసాగుతున్న ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలన్నింటిలో కనిపిస్తున్నది. ఈ మార్పులు సర్ ప్రక్రియతో అనుసంధానమై ఉన్నాయి. గతేడాది నుంచి దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో (యూటీలు) జరిగిన సర్‌లో 5.58 కోట్ల మంది పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన విషయం తెలిసిందే. ఇందులో ఒక్క పశ్చిమ బెంగాల్‌లో 27 లక్షలకుపైగా ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయి. దీంతో వారి పిల్లల ఓటరు నమోదుపై కూడా ఆ ప్రభావం కనిపిస్తుంది. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్-28 ప్రకారం ఓటరు నమోదు నిబంధనల్లో మార్పులు చేయడానికి కేంద్ర ప్రభుత్వమే అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి. ఈసీతో సంప్రదించిన తర్వాత కేంద్ర న్యాయశాఖ ఈ మార్పులను ప్రకటించాల్సి ఉంటుంది. ఫారం-6 కూడా ఎన్నికల నమోదు నిబంధనలు, 1960 (రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్) కింద ఉన్న చట్టబద్ధ ఫారం. అందువల్ల అందులో మార్పులు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఒదేనని ఎన్నికల సంఘం మాజీ అధికారులు చెబుతున్నారు. "చట్టంలో, నిబంధనల్లో సవరణ లేకుండా ఎన్నికల సంఘం స్వయంగా ఫారం-6లో మార్పులు చేయడానికి అధికారం లేదు. ఫారంలో ఎక్కడైనా ఒక కామా (,) కూడా ఈసీ తనంతట తాను జోడించలేదు" అని ఇద్దరు మాజీ సీనియర్ ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. దీనికి ఉదాహరణగా 2021లో ఆధార్ సంఖ్యను ఓటరు నమోదులో చేర్చేందుకు పార్లమెంట్ చట్ట సవరణ చేసిన తర్వాత, 2022 జూన్‌లో కేంద్ర న్యాయశాఖ అధికారిక నోటిఫికేషన్ ద్వారా ఫారం-6లో మార్పులు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. అయితే ప్రస్తుత మార్పులపై ఎన్నికల సంఘం నుంచి స్పందన రావాల్సి ఉంది. దీనిపై స్పందించేందుకు కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి అందుబాటులోకి రాలేదు. ఈ పరిణామం నేపథ్యంలో చట్టబద్ధ సవరణలు లేకుండానే ఆన్‌లైన్ ఫారం-6లో కొత్త వివరాలు కోరడం రాజ్యాంగం, పరిపాలనా పరంగా సమంజసమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## బీఆర్ఎస్ దెబ్బతో సర్కార్ గోదారి బాట..

(మొదటి పేజీ తరువాయి)

(ఫిబ్రవరి 22న) సీఎం రేవంత్‌రెడ్డి ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని దేవాదులలో పర్యటించారు. నిలదీస్తే కానీ కదలరా?రైతుల కష్టాలను దూరం చేయాలని బీఆర్ఎస్ అడిగితే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కదిలే పరిస్థితి లేదని జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. గోదావరి నీటి వినియోగ అంశమే ఇందుకు ఇందుకు తాజా నిదర్శనం. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఏర్పడటంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 5న జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధాన భాగమైన కన్నెపల్లి పంప్‌హస్ వద్ద గోదావరి నీటి లభ్యతను పరిశీలించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ రైతు వ్యతిరేక వైఖరిని కేటీఆర్ తూర్పారబట్టారు. దీంతో ఉక్కిరి బిక్కిరైన రేవంత్‌రెడ్డి.. స్వయంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి, గోదావరిలో నీళ్లు ఉన్నాయని అనివార్యంగా ఒప్పుకోవాల్సి వచ్చింది. కానీ, మేడిగడ్డ బరాజ్ కుంగుబాటును సాకుగా చూపుతూ నీళ్లు ఎత్తిపోయబోమని తేల్చిచెప్పారు. దీంతో కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలని కాళేశ్వరం పరీవాహక ప్రాంతంలోని రైతులతోపాటు రిటైర్డు ఇంజినీర్లు, తెలంగాణ మేధోసమాజం నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి అధికమైంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పెద్దలు గోదావరిని పరిశీలించేందుకు దేవాదులకు పయనమవుతున్నారు.**నాడు హరీశ్.. నేడు కేటీఆర్** రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి బీఆర్ఎస్ అడుగడుగునా ముచ్చెమటలు పట్టిస్తున్నది. గోదావరిలో నీరున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రైతులకు సాగునీటి కష్టాలు తెచ్చిపెడుతున్నదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఫిబ్రవరి 21న దేవన్నపేట పంప్‌హౌస్‌ను పరిశీలించి దుయ్యబట్టడంతో ఆ మరుసటి రోజే సీఎం రేవంత్‌రెడ్డి గోదావరి తీరంలోని దేవాదుల ప్రాజెక్టు పనితీరుపై సమీక్ష నిర్వహించాల్సి వచ్చింది. ఇదేవిధంగా కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద దాదాపు 1 లక్ష క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నదని, అయినప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి తన గురువు కండ్లల్లో ఆనందం కోసమే గోదావరి నీటిని దిగువకు వదిలిపెడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 5న ధ్వజమెత్తారు. ఆ నీటిని ఎత్తిపోయకుంటే వేలాదిగా తరలివచ్చి కన్నెపల్లి పంపులను ఆన్ చేస్తామని అల్టిమేటం జారీచేయడంతో కాంగ్రెస్ సర్కార్ నష్టనివారణ చర్యలకు ఉపక్రమించింది. దీనిలో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి గోదావరి నీటిపారుదల, వరద ప్రవాహం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు, కన్నెపల్లి పంప్‌హౌస్ తదితర అంశాలపై నోరు విప్పారు. ఈ నేపథ్యంలో తక్షణ ఉపశమన చర్యగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీతక్క తదితరులు సోమవారం దేవాదుల వద్ద గోదావరి నీటి ప్రవాహాన్ని పరిశీలించనున్నారు.

## విశాఖకు జగన్..

(మొదటి పేజీ తరువాయి)

అక్కడి నుంచి నేరుగా దక్షిణ నియోజకవర్గంలోని జబ్బరుపేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను ఓదార్చుతారని తెలిపారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన కరి చిన్నాతో పాటు అతని కుటుంబ సభ్యులతోనూ జగన్ మాట్లాడతారని చెప్పారు. ఈ సందర్భంగా కేకే రాజు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తీరానికి కేవలం 8 నాటికల్ మైళ్ల దూరంలో ప్రమాదం జరిగినా, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరడానికి 20 గంటల సమయం పట్టిందని ఆరోపించారు. కోస్ట్ గార్డ్, నేవీ, మెరైన్ పోలీసు, మత్స్య, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగానే ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారని అన్నారు.

గల్లంతైన వారి ఆచూకీ లభించకముందే రెస్క్యూ ఆపరేషన్‌ను నిలిపివేయడాన్ని ఆయన తప్పుబట్టారు. జిల్లాకు చెందిన హోం మంత్రి అనిత బాధితులను పరామర్శించకపోవడం దారుణమన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు ఈ విషాదంపై మౌనంగా ఉన్నారంటూ విమర్శించారు.

జూలై 4న గంగవరం తీరానికి 10 నాటికల్ మైళ్ల దూరంలో ఏడుగురు మత్స్యకారులతో వెళ్లిన మర పడవ బోల్తా పడిన విషయం తెలిసిందే. వీరిలో ఒకరు ప్రాణాలతో బయటపడగా, ఆరుగురి ఆచూకీ లభించలేదు. నాలుగు రోజుల పాటు నేవీ, కోస్ట్ గార్డ్ గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోవడంతో ఆపరేషన్‌ను నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వం గల్లంతైన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.

# పట్టిసీమకు నీళ్లు వదిలేందుకే మేడిగడ్డపై కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు.మొన్నటి వరకు గోదావరిలో నీళ్లే లేవని అబద్ధం చెప్పిన సీఎం... పారుతున్న గోదావరిని లైవ్ లో చూపించగానే మాటమార్చి కొత్త పల్లవి ఎత్తుకున్నారని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ గేట్లు మూయకుండా కన్నెపల్లి మోటార్లు ఎలా నడుపుతారంటూ అవగాహన లేకుండా మాట్లాడుతున్నా రని దుయ్యబట్టారు. 2028లో 28 లక్ష?లు, 2025లో 15లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా భద్రాచలానికి ఎలాంటి ముప్పు జరగలేదని గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్ల రెండు బ్యారేజీల్లో మొత్తం 8 టీఎంసీలంటే దాదాపు 80 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే నిల్వ ఉంటుందని చెప్పారు. ఇదే విషయాన్ని తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్లు చెబితే సీఎం జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. నిన్నటి దాకా నిపుణుల కమిటీ, రిటైర్డ్ ఇంజినీర్లు అని చెప్పిన సీఎం.. ఇప్పుడు నీళ్లు ఎత్తమని టెక్నికల్ సూచన చేయగానే వారిని జైల్లో పెడతామని బెదిరిస్తున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏనాడూ రిటైర్డ్ ఇంజనీర్లు మేడిగడ్డ సాధ్యం కాదని చెప్పలేదని గుర్తు చేశారు. మిడ్ మానేరుకు నేరుగా నీళ్లు తీసుకెళ్లడం కష్టం కాబట్టి, వరస బ్యారేజీలు కట్టి ఎల్లంపల్లి ద్వారా తీసుకెళ్లమని జస్టిస్ ఘోష్ కమిషన్‌కు అఫిడవిట్ ఇచ్చారని పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు రూ. 8.5 కోట్ల ఖర్చుతో కాపర్ డ్యాం కట్టడం ద్వారా నీళ్లు ఎల్లంపల్లికి తీసుకువెళ్లొచ్చంటూ ప్రభుత్వానికి లేఖ రాశారని తెలిపారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.మేడిగడ్డపై రిపోర్ట్ ఇచ్చిన ఎన్డీఎస్ఏ చైర్మెన్ చంద్రశేఖర్ అయ్యర్, అతుల్ జైన్‌ల హయాంలోనే పోలవరం కాపర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ ఆరు సార్లు కొట్టుకుపోవడం వల్ల రూ.7 వేల కోట్లకు పైగా నష్టం జరిగిందన్నారు. అలాంటి వారికి ప్రమోషన్లు ఇచ్చి ఇక్కడకు పంపితే మేడిగడ్డ 3 పిల్లర్ల కుంగుబాటుపై రిపోర్టులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. హిట్లర్ తనకు ఆదర్శం అన్న రేవంత్ రెడ్డి, అదే హిట్లర్ తరహాలో హంతక భాష మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇగోలకు, పంతాలకు పోయి రైతుల పంటలను ఎండబెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. తక్షణమే కన్నెపల్లి, దేవాదుల మోటార్లను పూర్తిస్థాయిలో ఆన్ చేసి రాష్ట్రాన్ని కరువు బారి నుంచి కాపాడలని సూచించారు. లేదంటే ఎన్టీపీసీ, సింగరేణితో పాటు హైదరాబాద్‌కు తాగునీటికి కష్టాలు తప్పవన్నారు. అదే జరిగితే ఎండిన ప్రతి పంటకు, రాలిన ప్రతి రైతు కన్నీటి బొట్టుకు తెలంగాణ సమాజం సీఎంను దోషిగా నిలబెడుతుందని హెచ్చరించారు.

## పవన్‌కల్యాణ్‌కు శస్త్ర చికిత్స.. పరామర్శించిన చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

అంబానీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్నారు.ఏపీ సీఎంతో పాటు మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్ తదితరులు పరామర్శించారు.అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ గత కొంతకాలంగా కుడి భుజం నొప్పితో బాధపడుతున్న పవన్‌కల్యాణ్ వైద్య నిపుణుల సూచనల మేరకు చేయించుకున్న ఆపరేషన్ విజయవంతమైందన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రెండువారాల విశ్రాంతి అనంతరం పవన్‌కల్యాణ్ విధుల్లో పాల్గొంటారని వివరించారు. ఎడమ భుజానికి కూడా ఆపరేషన్ అవసరమా? కాదా? అని వైద్యుల సూచన మేరకు జరుగుతుందన్నారు.

## విజయవాడలో ఏడు ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి

(మొదటి పేజీ తరువాయి)

మెకానిక్ షెడ్‌లో నిలిపి ఉంచిన బస్సులకు మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే, ఆటోనగర్‌లోని ఓ మెకానిక్ షెడ్‌లో మరమ్మతుల కోసం ఒక బస్సును నిలిపారు. ఆ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే పక్కన పార్క్ చేసి ఉన్న మిగతా ఆరు బస్సులకు కూడా మంటలు వేగంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగిసిపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే మూడు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగకపోవడంతో అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఏడు బస్సులు పూర్తిగా దగ్ధమవడంతో భారీ ఆస్తి నష్టం వాటిల్లింది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

## క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలు

**న్యూఢిల్లీ,జూలై, 12, (ప్రజావినికిడి):** కేంద్రంలోని మోదీ సర్కార్ భారత రక్షణ ఉత్పత్తుల విధానంలో కీలక మార్పులు చేయబోతున్నది! క్షిపణుల తయారీ ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన 'అస్త్రా మార్క్-2' క్షిపణి తయారీ కోసం ప్రైవేట్ సంస్థల నుంచి బిడ్లను ఆహ్వానించే అవకాశముందని, దీనికి ఇండోనేషియా ఆసక్తి కనబర్చినట్టు జాతీయ మీడియాలో వార్తా కథనాలు వెలువడ్డాయి.ఐకామ్, అదానీ, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్, మహీంద్రా గ్రూప్ నుంచి బిడ్లు దాఖలయ్యే అవకాశముందని తెలిసింది. యుద్ధ విమానాలు, డ్రోన్లు, ఫిరంగి, నౌకాదళ ఫ్లాట్‌ఫామ్ వంటి రంగాల్లో భారత్ ఇప్పటికే ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించింది. క్షిపణుల రంగాన్ని కూడా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించటం ద్వారా, అస్త్రా మార్క్-2 మొదటి ప్రైవేట్ తయారీ క్షిపణి అవుతుందని వార్తా కథనాలు వెలువడ్డాయి.

## కన్నీటి వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాల మేరకు పూర్తి అధికారిక లాంఛనాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. జానకి కుమారుడు మురళీకృష్ణ ఈ ఏడాది జనవరిలోనే మరణించడంతో ఆమె మనవరాలు అప్సర దహన సంస్కార కార్యక్రమాలు నిర్వహించారు. కనియనహుండి గ్రామంలోని జానకి అభిమాని నవీన్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఈ అంత్యక్రియలు జరిగాయి.**భావోద్వేగానికి గురైన అభిమానులు** ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మహారాజా కాలేజ్ మైదానంలో సినీ ప్రముఖులు, సంగీత దర్శకులు, కళాకారులు, వేలాది మంది అభిమానులు ఆమెకు కన్నీటి వీడ్కోలు పలుకుతూ నివాళులర్పించారు. అంతిమ సంస్కారాల కోసం ఆమె భౌతికకాయాన్ని హెచ్.డి. కోటె తాలూకాలోని కనియనహుండి తోటలోకి తరలించారు. అక్కడ కాసేపు అభిమానుల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచారు. మధ్యాహ్నం 3:05 గంటలకు అంతిమ యాత్ర ప్రారంభమైంది. ఆమె కుటుంబ సభ్యులు, పోలీసులు, అధికారులు వాహనాల్లో వెంట వెళ్లారు. తమ అభిమాన గాయనికి చివరిసారిగా అభిమానులు దారి పొడవునా నీరాజనం పట్టారు. పోలీసులు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు.

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధణలో ప్రభుత్వం విఫలం: బిజెపి చీఫ్

(మొదటి పేజీ తరువాయి)

లేదని ఆయన మండిపడ్డారు. ఎన్‌డిఎస్‌ఏ నివేదికలను పట్టించుకోకుండా మూడు వర్కింగ్ సీజన్లను వృథా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టి తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల పునరుద్ధరణ పనులు ఆలస్యం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి నుంచి 200 టిఎంసిల నీటిని వినియోగించుకునే అవకాశం కోల్పోయిందని ఆయన విమర్శించారు. ఎన్‌డిఎస్‌ఏ సమగ్ర పరిశీలన చేసి, సాంకేతికతను పరిశీలించి, పునరుద్ధరణకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా చేసిన సూచనలను పెడచెవిన పెట్టారని ఆయన విమర్శించారు. ముందే పునరుద్ధరణ పనులు చేపట్టి ఉంటే ఉత్తర తెలంగాణలో సుమారు ఇరవై నుంచి ఇరవై ఐదు లక్షల ఎకరాలకు నీరు అందేదని, హైదరాబాద్‌కూ తాగు నీటి సమస్య ఉండేది కాదని ఆయన తెలిపారు.విజిలెన్స్ నివేదికను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పినాకిని చంద్ర ఘోష్ కమిషన్ ముందు రాష్ట్ర ప్రభుత్వం తన వాదనను సక్రమంగా వినిపించడంలో విఫలమైందని ఆయన తూర్పారపట్టారు. పంప్ హౌస్‌లు, టన్నెల్లు, రిజర్వాయర్లతో సహా మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. రూ. 1.30 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరంపై సమగ్ర విచారణ జరిపించేందుకు ఎందుకు వెనుకాడుతున్నారని రాంచందర్ రావు తన లేఖలో ప్రశ్నించారు.

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**జగిత్యాల, జూలై, 12, (ప్రజావినికిడి):**విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం సమీపంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మంత్రి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్రీయ విద్యాలయం కోసం వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని ఐదు ఎకరాల విలువైన భూమిని కేటాయించినట్టు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జగిత్యాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో అండగా ఉంటామని అన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలుస్తున్నాయని చెప్పారు. జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయడం జిల్లాకు గొప్ప అవకాశమని, త్వరలో తాత్కాలిక భవనంలో తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ?ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లాకు కేంద్రీయ విద్యాలయం రావడం గర్వకారణమని, విద్యాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 13 జులై 2026

# కరెంట్ షాక్ తో మూడు గేదెలు మృతి



**వాజేడు,(ప్రజావినికిడి):** పెద్దగంగారంలో త్రీ ఫేస్ కరెంట్ తీగలు తగిలి మూడు ఆవులు మృతి, పెద్దగాంగారం గ్రామం లో త్రీ పేస్ లైన్ విద్యుత్ తీగలు క్రింద పడి ఉండటం తో మేతకొరకు అటుగా వెళ్తున్న ఆవులు తీగలకు తగిలి మృతి చెందాయని రైతులు తెలిపారు.గ్రామానికి సమీపంలో ఈ సంఘటన జరిగింది విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన ఇది జరిగిందని రైతులు అంటున్నారు.ఆవులు మృతి చెందిన రైతులు మాకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.



# అంబులెన్స్ లోనే కవలలకు జన్మించిన గిరిజన తల్లి

### సురక్షితంగా ప్రసవం చేయించిన ఈయంటి,తిప్పినపల్లి మానస





**వాజేడు,జున్ 13,(ప్రజావినికిడి):** వాజేడు మండలం లోని ములకపల్లి గ్రామానికి చెందిన తెల్లం మంజు అనే యువతి (31) ఆదివారం నాడు అంబులెన్స్ లోనే మళ్ళీ ఇద్దరు కవలలు మగ బిడ్డలను జన్మించింది.ఈ,యం,టి తిప్పిన పల్లి మానస తెలిపిన వివరాల ప్రకారం.ములుగు జిల్లా వాజేడు మండలం మారు మూల ప్రాంతమైన ములకపల్లి అనే గిరిజన ప్రాంతానికి చెందిన తెల్లం మంజు (31)భర్త నాగేష్,అనే మహిళ గతంలో ముగ్గురు బిడ్డలకు జన్మించింది.మరల ఆమె ఆదివారం నాడు గర్భిణీ దాల్చి పురుటి నొప్పులతో బాధ పాడుతూ వాజేడు పీ,హెచ్,సి ప్రభుత్వ అంబులెన్సు సహకారం కోరింది తక్షణమే సమాచారం అందుకున్న పోలిట్ దశరథ్ , ఈ,యం,టి తిప్పినపల్లి మానస గర్భిణీ గ్రామానికి చేరుకొని పురిటి నొప్పులతో బాధ పడుతున్న ఆమెను అంబులెన్సు సహకారం తో తీసుకొని వస్తుండగా సుమారు 7 కిలో మీటర్ల మేరకు రాగా పురిటి నొప్పులు కాస్త ఎక్కువ అవ్వడంతో ఈ యం టి మానస అంబులెన్స్ లోనే ఇద్దరి మగ బిడ్డలను కవలలూ సురక్షితంగా ప్రసవం చేసి మానవత్వం చాటుకుంది.ఇద్దరి మగ బిడ్డలకు (కవలలు) ఒకే సారి పురుడు పోసి సురక్షితంగా హాస్పిటల్ కి తీసుకొని వెళ్లిన తిప్పిన పల్లి మానసకు వైద్యులు, బాధిత కుటుంబీకులు హర్షం వ్యక్తం చేశారు.

## షాద్‌నగర్‌లో విశ్వహిందూ పరిషత్-భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జానంపేట సైనా వెంచర్ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఘనంగా వృక్షార్పణ కార్యక్రమం

**షాద్‌నగర్,(ప్రజావినికిడి):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశంతో షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట సైనా వెంచర్ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్–భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆదివారం వృక్షార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో పలు మొక్కలను నాటి,వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని నిర్వాహకులు



పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్,రొల్లు గిరి, పట్టణ సంయోజక్,కుమ్మరివినయ్,విద్యార్థి ప్రముఖ్ పల్లాటి హర్షిక్,వంశీ,వర్షిత్,రిషి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు."ఒక్క మొక్క నాటితే భవిష్యత్ తరాలకు జీవన భరోసా"అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# పేదోడి కళ్ళల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.నందిగామ మండలంలోని సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని తాటి గడ్డ తండాలో సర్పంచ్ గబ్రు చౌహన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము కృష్ణ,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,వార్డు సభ్యులు,తండాపెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# తొలకరి నమ్మి సాగు..,

# వర్షాలు లేక రైతుల బాధలు..

## వానలు కరువు,అప్పుల భారంతో అన్నదాతల ఆందోళన..





**షాద్ నగర్,(ప్రజావినికిడి);** రాష్ట్రంలో తొలకరి జల్లులను నమ్ముకుని ఖరీఫ్ పంటల సాగులోకి దిగిన రైతుల ఆశలపై వర్షాలు నీళ్లు చల్లుతున్నాయి.సీజన్ ప్రారంభంలో కురిసిన రెండు మూడు జల్లులతో ఉత్సాహంగా విత్తనాలు చల్లినా,ఆ తర్వాత ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోవడంతో పంటలు ఎండుముఖం పడుతున్నాయి.

**వానాకాలంలో కరుణించని...వరుణ దేవుడు**

వానాకాలం ఇంకా దరిదాపుల్లో కనిపించకపోవడంతో చేలన్నీ బీటలు వారుతున్నాయి. మొక్కలు నీటి కొరతతో వాడిపోతూ పసుపు రంగులోకి మారుతున్నాయి.ఇప్పటికే మొలకెత్తిన వరి,మొక్కజొన్న, పత్తి పంటలు సైతం నీరు అందక ఎండిపోయే పరిస్థితి నెలకొంది.

**అప్పులపై అప్పులు.. ఆదుకోవాలని వేడుకోలు**

పంట సాగు కోసం రైతులు బ్యాంకులు,ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేశారు.ఎకరాకు 15 వేల నుంచి 20 వేల వరకు ఖర్చు పెట్టారు. కానీ వర్షాలు లేకపోవడంతో పెట్టుబడి మొత్తం నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి,రైతు సంఘం నాయకులు**

ఒకవైపు వర్షాభావం,మరోవైపు పెరుగుతున్న అప్పుల భారం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి: సాగునీటి సౌకర్యం కల్పించాలి,కాలువలు,చెరువులు,బోర్ల ద్వారా తక్షణ నీటి సరఫరా చేయాలి..

పంట నష్టాన్ని అంచనా వేయాలి–వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించడం జరగాలి..పరిహారం అందించాలి,ఇన్‌పుట్ సబ్సిడీ,రుణ మాఫీపై నిర్ణయం తీసుకోవాలని అని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం వచ్చే వారం వర్షాలు పడే అవకాశం ఉన్నా, అప్పటి వరకు పంటలు నిలబడతాయా అన్నదే రైతుల ప్రధాన ఆందోళనగా ఉంది

## మండల పరిధిలోని ధర్మ్య తండాలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

### పాల్గొన్న కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ జిల్లేడు చౌదరిగూడెం మండల పరిధిలోని ధర్మ్య తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి హాజరయ్యారు.సాంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి,లబ్ధిదారులతో నూతన గృహప్రవేశం చేశారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ,పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఆశయం. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు గూడు కల్పించడం సంతోషంగా ఉంది.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుంది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,చందు నాయక్,సర్పంచ్ లు రాంచంద్రయ్య,సత్యం,మాజీ సర్పంచ్ లు ఎండీ సలీం, నర్సింహులు,మాజీ ఎంపీటీసీ సత్యం రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు వెంకట్రాములు,ఎస్సి సెల్ అధ్యక్షులు రవి కుమార్,మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ వేణు యాదవ్,వెంకటేష్ నందు,గ్రామ అధ్యక్షులు శ్రీను,మల్లేష్,లింగ గౌడ్,యాదగిరి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,తండా పెద్దలు, గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలోపాల్గొన్నారు.నూతన ఇళ్లను పొందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విగ్రహాలు ఆదర్శాలకు గుర్తులా..?బ్యానర్లకు ఆధారాలా..?

## మహనీయుల విగ్రహాలు ప్రజలకు మార్గదర్శకాలు కావాలి..,ప్రచార బ్యానర్లకు ఊతంల మారిన వైనం..



**షాద్‌నగర్,(ప్రజావినికిడి):** పట్టణాలు,గ్రామాల ప్రధాన కూడళ్లలో మహనీయులు,జాతీయ నాయకులు, సామాజిక సంస్కర్తల విగ్రహాలను వారి ఆశయాలు,ఆదర్శాలు, సమాజానికి చేసిన సేవలను చిరస్థాయిగాగుర్తుంచుకునేందుకు ప్రతిష్ఠిస్తారు.కానీ ప్రస్తుతం అదే విగ్రహాలు రాజకీయ ప్రచారాలు, జన్మదిన శుభాకాంక్షలు, వ్యాపార ప్రకటనలు, వర్ధంతి,జయంతి, వేడుకలకు ఫ్లెక్సీలు,బ్యానర్లు ఆధారాలుగా మారడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది.ముఖ్యంగా షాద్‌నగర్ చౌరస్తాల్లో విగ్రహాల చుట్టూ ఏర్పాటు చేస్తున్న భారీ బ్యానర్లు రహదారిని స్పష్టంగా కనిపించనివ్వకుండా చేస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. రంగురంగుల ఫ్లెక్సీలు, ఆకర్షణీయమైన చిత్రాల వైపు క్షణకాలం దృష్టి మళ్లడంతో పాదచారులను ఢీకొట్టడం,ద్విచక్ర వాహనదారులు అదుపు కోల్పోయి భారీ వాహనాలకు ఢీకొని ప్రాణాలు కోల్పోయిన ఘటనలు,గతంలో విద్యుత్ షార్ట్ తో కాలీ పోయిన బ్యానర్లు, అనేకఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు గుర్తు చేస్తున్నారు.ఇప్పటికే చౌరస్తా విస్తీర్ణం తక్కువగా ఉండగా,అనధికార బ్యానర్లు మరో అడ్డంకిగా మారి ట్రాఫిక్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనుమతి లేకుండా బ్యానర్లు ఏర్పాటు చేయడం వల్ల మున్సిపాలిటీకి ఆదాయం లేకపోవడమే కాకుండా



ప్రజల భద్రత కూడా ప్రమాదంలో పడుతోందని పేర్కొంటున్నారు.ఈ పరిస్థితిపై సంబంధితఅధికారులు ,మున్సిపాలిటీ, ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి అనధికార బ్యానర్లను తొలగించి,విగ్రహాల పరిసరాల్లో బ్యానర్ల ఏర్పాటుపై కఠిన నిబంధనలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# రంగాపూర్ గ్రామంలో మహాకాళి,బీరప్ప,కామరాతి, ధ్వజస్తంభ నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎన్.నవీన్ రెడ్డి





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని రంగాపూర్ గ్రామంలో గొల్ల,కురుమల కులదైవంబీరప్పస్వామి, మహాకాళి,కామరాతి,ధజస్తంభ నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనసంస్కృతీసం ప్రదాయాలు ఎంతోగొప్పవన్నారు. మహంకాళి, బీరప్ప, కామరాతి కల్యాణోత్సవాలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించడం అనాదిగావస్తున్న ఆచారమన్నారు. మహంకాళి,బీరప్ప,కామరాతి దేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలనిఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, అవినాష్,అశోక్ లింగం,రమేష్, శ్రీను,బిక్షపతి, వనపల్లి ధనుష్,తోట అరుణ్,కల్వకోల్ అజయ్,సదువుల సాయి తేజ,పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, జెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# బహదూర్ గూడ రైతుల న్యాయపోరాటానికి సంఘీభావం తెలిపిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని

**బాధిత రైతులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలి.. -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**





**శంషాబాద్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని బహదూర్ గూడ రైతు భూ పోరాట సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక దీక్షా శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి రైతులకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ,బహదూర్‌గూడలో మొత్తం సుమారు1,400 ఎకరాల భూమిలో 650 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించడం తీవ్ర అన్యాయమని అన్నారు.ఈ భూముల విషయంలో రైతులు న్యాయపోరాటం చేసి హైకోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకుని ఇప్పటికే తొమ్మిది నెలలు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడందురదృష్టకరమన్నారు.కోర్టు ఆదేశాలను గౌరవించకుండా హైడ్రా వంటి సంస్థలను ఉపయోగించి రైతులను భయభ్రాంతులకు గురిచేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు.(హైడ్రా) ద్వారా ఇప్పటివరకు రాష్ట్రంలో ఎన్ని ఎకరాల భూమిని,ఎవరి నుంచి,ఏ ప్రాతిపదికన స్వాధీనం చేసుకున్నారో ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులను బెదిరించి భూములు లాక్కోవాలని కాకుండా,వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు.రైతుల భూములకు పట్టాదారు పాస్‌బుక్‌లు ఇవ్వకుండా,భూ హక్కులను నిర్ధారించకుండా, బుల్డోజర్లు,బస్ టెర్మినల్,మెట్రో రైలు,ఇతర ప్రాజెక్టుల పేరుతో సాగుభూములను స్వాధీనం చేసుకోవడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు.ప్రభుత్వం రైతులను ఒంటరిగా చేసి బెదిరించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని,రైతులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో గతంలో లక్షల ఎకరాల భూములను క్రమబద్ధీకరించారని,జీవో 58,59ల ద్వారా పట్టాలు, రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయని గుర్తు చేశారు.ప్రస్తుతం వివాదాస్పదంగా ఉన్న ఈ భూములు ప్రభుత్వ రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూములుగా ఎక్కడా నమోదు కాలేదని తెలిపారు. అయినప్పటికీ దశాబ్దాలుగా సాగు చేస్తున్న నిరుపేద రైతుల నుంచి ప్రభుత్వం పన్నులు వసూలు చేసిందని, ఇప్పుడు అదే భూములపై హక్కులను ప్రశ్నించడం అన్యాయమని అన్నారు.పేదవాడి గొంతును వినిపించేది కమ్యూనిస్టులే. పేదల,రైతుల,కార్మికుల పక్షాన ఎర్రజెండా నిరంతరం పోరాటం చేస్తూనేఉంటుంది.బహదూర్‌గూడ రైతులకు న్యాయం జరిగే వరకు సిపిఐ అండగా నిలుస్తుంది.అని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, రామస్వామి,రైతు సంఘం నాయకులు ప్రభులింగం, సత్యనారాయణ,ఆర్ యాదగిరి.నర్రగిరి,అడ్వకేట్ సతీష్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్,గ్రామ రైతులు కృష్ణ మోహన్ రాజు కేఎం.రాజు.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# లేని ప్లాట్ సృష్టించి ప్రజా రహదారినే అమ్మేశారా.?

**20 గజాల పేరుతో 30 అడుగుల రోడ్డుపై కబ్జా ఆరోపణలు..**

**అక్రమ లేఅవుట్లతో ప్రజలను దోచుకున్న దొంగలు..**

**ఆరేళ్లుగా ఫిర్యాదులు.. అయినా కదలని కాప్రా సర్కిల్ అధికారులు..**

**ప్రజా ఆస్తులను కాపాడాలని జ్యోతి లేఅవుట్ వాసుల డిమాండ్..**



**కాప్రా,(ప్రజావినికిడి):**
చర్లపల్లి గ్రామంలో అక్రమ లేఅవుట్లు, నకిలీ ప్లాట్లు,ప్రజా రహదారుల కబ్జాల వ్యవహారం మరోసారి వెలుగులోకి వచ్చింది.జ్యోతి లేఅవుట్‌లో అసలు లేని ప్లాట్‌ను సృష్టించి ప్రజా రహదారి, కామన్ ఏరియాను విక్రయించారని నివాసితులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులతో ఆమోదం పొందిన లేఅవుట్‌ను కొందరు తమ స్వప్రయోజనాల కోసం మార్చి ప్రజల హక్కులను కాలరాస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
సర్వే నెంబర్లు 1,2, 3,4లో 3 ఎకరాల 22 గుంటల విస్తీర్ణంలో ఆమోదించబడిన జ్యోతి లేఅవుట్‌లో మొత్తం 51 ప్లాట్లు మాత్రమే ఉన్నాయి. లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం. 51/ఎ అనే ప్లాట్ అసలు లేదని, అయినప్పటికీ అదే పేరుతో 20 చదరపు గజాల ప్లాట్‌ను సృష్టించి రిజిస్ట్రేషన్ చేసి విక్రయించారని నివాసితులు చెబుతున్నారు.ఈ భూమి వాస్తవానికి ప్రజా రహదారి, కామన్ ఏరియాలో భాగమని వారు పేర్కొంటున్నారు.
నివాసితుల ఆరోపణల ప్రకారం,ఈ వివాదాస్పద రిజిస్ట్రేషన్ పత్రాన్ని ఆధారంగా చేసుకుని ప్రజలు వినియోగించే 30 అడుగుల రహదారిని క్రమంగా ఆక్రమించారు. దీంతో కాలనీలోని పలువురు ప్లాట్ యజమానులు, స్థానిక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఈ వ్యవహారంపై 2020 నుంచే సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని నివాసితులు ఆరోపిస్తున్నారు. రాజకీయ పలుకుబడి, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఆక్రమణలు పెరుగుతూ వచ్చాయని విమర్శిస్తున్నారు. ప్రజా ఆస్తులపై కబ్జాలు జరుగుతున్నా అధికారులు మౌనం పాటించడం అనుమానాలకు తావిస్తోందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.
ఇదే ఆక్రమణలను శాశ్వతం చేసే ప్రయత్నంలో భాగంగా అనుమతులు లేకుండా మతపరమైన నిర్మాణం కూడా చేపట్టారని ఆరోపణలు ఉన్నాయి.అయితే హైకోర్టు జోక్యంతో మున్సిపల్ అధికారుల చర్యలతో ఆ అక్రమ నిర్మాణం ఇటీవల కూల్చివేయబడింది.అయినప్పటికీ అసలు సమస్య అయిన ప్రజా రహదారి,కామన్ ఏరియాపై



కొనసాగుతున్న ఆక్రమణలు మాత్రం ఇంకా తొలగించలేదని నివాసితులు అంటున్నారు.
ప్రజా రహదారులు, కామన్ స్థలాలు ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, వాటిని ఆక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జ్యోతి లేఅవుట్ వాసులు డిమాండ్ చేస్తున్నారు. వివాదాస్పద రిజిస్ట్రేషన్ పత్రాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఆమోదిత లేఅవుట్‌ను యథాతథ స్థితికి తీసుకురావాలని వారు కాప్రా సర్కిల్ అధికారులు, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కోరుతున్నారు. ప్రజా ఆస్తులను కాపాడటంలో అధికారులు ఇకనైనా కఠిన వైఖరి అవలంబించాలనే డిమాండ్ స్థానికుల నుండి బలంగా వినిపిస్తోంది.

# షాద్‌నగర్‌లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవం

**పాల్గొన్న కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**




**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**
పట్టణంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ, ఆధునిక సౌకర్యాలతో,విద్యార్థుల సమగ్ర వికాసాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మించిన ఈ నూతన భవనం విద్యా రంగంలో మరో ముందడుగుగా నిలవాలని ఆకాంక్షించారు,నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందిస్తూ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దుతున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యాన్ని,ఉపాధ్యాయులను మరియు సిబ్బందిని ఈ సందర్భంగాహృదయపూర్వకంగా అభినందించారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ,కృషి, పట్టుదలతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.ఈ నూతన భవనం విద్యార్థుల విద్యాభివృద్ధికి,వారి ప్రతిభ వికాసానికి మరింత దోహదపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,పాఠశాల మరిన్ని విజయాలను సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎం ఏ.సత్తార్,ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా,ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా అరుద్రా హాస్పిటల్ ఘనంగా ప్రారంభోత్సవం




**ఎల్బీనగర్,(ప్రజా వినికిడి):**ఉమ్మడి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్‌లో నూతన అరుద్రా హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ఎల్‌బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,



చైతన్య నగర్ ప్రాంతంలో నూతన ఆసుపత్రి ప్రారంభం కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.వైద్య సేవల్లో నిబద్ధత, పారదర్శకత పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, వైద్యులు, ఆసుపత్రి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా నాయకులు కృషి చేయాలి: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియలో భాగంగా ఆదివారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తమ నివాసంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,ఇతర ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై గౌరవ తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిరామారావు (కేటీఆర్)చే ముందుగానే మన నియోజకవర్గ పరిధిలోనే మన భారస పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించడం జరిగింది అని గుర్తు చేశారు.నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించడం జరిగింది అని, దానిలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాయకులకు సూచించారు.ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల కోసం అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత ఎన్నికల అధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు.ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక









# విచ్చలవిడిగా అక్రమ బోర్ల తవ్వకాలు..




**పట్టించుకోని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు.. -భూగర్భ జలాలకు పెనుముప్పు అంటున్న స్థానిక ప్రజలు..**

**సరూర్ నగర్ మండల పరిధిలో అక్రమ బోర్ల నిర్వహకుల స్వైర్య విహారం..**

**ఒక్కో బోరు వెయ్యి నుంచి రెండువేల అడుగులు తవ్వకం..**

**ఇలాంటి చర్యలు ప్రకృతికి హాని కలిగించడమే కాక భూకంపాలకు దారితీస్తాయి అంటున్న పరిశోధకులు..**

**అక్రమ బోర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్..**

**చైతన్యపురి, బృందావన్ కాలనీలో చెలరేగి బోర్లు వేస్తున్న అక్రమ బోర్ల నిర్వహకులు..**

**ఎల్బీనగర్,(ప్రజా వినికిడి):** ప్రకృతిని నాశనం చేస్తూ అక్రమ బోర్ల నిర్వహకులు చెలరేగి వెయ్యి నుంచి రెండు వేల అడుగుల వరకు తవ్వకాలు జరుపుతూ రాబోయే రోజుల్లో భూకంపాలకు కారణం కాబోతున్నారు. అసలే భూగర్భ జలాలు ఎండిపోయి ఏం చేయాలో పాలు పోనీ పరిస్థితులలో ఈ అక్రమ బోర్ల నిర్వాహకులు ఇలా చెలరేగి బోర్లు వేయడం వెనుక స్థానిక మండల ఆఫీస్ అధికారుల సహకారం మెండుగా ఉందంటున్నారు స్థానికులు.దీనికి ఉదాహరణ మండల పరిధిలోని బృందావన్ కాలనీలో అక్రమ బోర్ నిర్వాహకులు తాము డిఎస్పి చుట్టాలమంటూ విచ్చలవిడిగా బోర్లు తవ్వి చుట్టుపక్క వాళ్లకి రోజంతా ఇబ్బందికి గురి చేశారు. ప్రశ్నించిన మీడియాని డిఎస్పి పేరుతో బెదిరిస్తూ తము ఇలాగే చేస్తామని ఎవరు ఏం చేస్తారు అంటూ చెలరేగిపోవడం స్థానికంగా కలకలం సృష్టించింది. అలాగే మరోవైపు ఎలాంటి అనుమతులు లేకుండా చైతన్యపురిలో భారీ ఎత్తున బోర్ తవ్వకం అక్కడ ప్రజల్లో విస్మయం కలిగించింది. ఎమ్మార్వో కార్యాలయ అధికారులకు సమాచారం ఇచ్చిన ఎవరు ఈ అక్రమ బోరు వైపు రాలేదని దీనికి అర్థం ఏంటని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా అక్రమార్కులకు వంద పడకుండా ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు సమాజానికి మేలు చేయాలని వారు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. తక్షణమే అక్రమంగా వేసిన ఈ రెండు బోర్లను సీజ్ చేయడమే కాకుండా వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు పెట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇట్టి అక్రమ బోర్లపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి ఒకవేళ అధికారులు స్పందించకపోతే హైకోర్టును ఆశ్రయించి వారి విధులు గుర్తు చేస్తామని ప్రజలు ముక్తకంఠతో చెబుతున్నారు. వాల్టా చట్టాన్ని ఏమాత్రం అమలుపరచకుండా అక్రమార్కులకు వంత పడటం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు. ఇలాంటి అక్రమ బోర్ల వల్ల శ్వాస కోస సమస్యలతో పాటు ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తుతాయని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు. బృందావన్ కాలనీలో బోర్ వేసిన సాయి వెంకటేశ్వర బోర్ వెల్స్ బండి నెంబర్ టీఎస్ 12 ఈ హెచ్ 2136 చైతన్యపురిలో అక్రమ బోర్ వేసిన ఎం.వి.ఆర్ బోర్వెల్స్ బండి నెంబర్ టీఎస్ 07 ఎఫ్ వై 0694 ఈ రెండు బోర్ వెల్స్ బండ్లను సీజ్ చేయడమే కాకుండా న్యాయస్థానానికి అప్పగించడం ద్వారా తగిన బుద్ధి చెప్పాలని అలాగే అక్రమంగా బోర్ వేసిన ఇంటి నిర్వాహకుల రిగ్ సీజ్ చేయాలని తద్వారా అక్రమార్కులను కట్టడి చేసి మరొకరు ఈ తప్పు చేయకుండా చూడాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## పవిత్ర పుణ్యక్షేత్రాలు దర్శించుకోవాలంటే దైవ అనుగ్రహం కీలకం

**ఆల్ మేజర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఫయాజ్ అలీ**






**శంషాబాద్,(ప్రజావినికిడి):** పవిత్ర పుణ్యక్షేత్రాలు దర్శించుకోవాలంటే దైవ అనుగ్రహం ఎంతో కీలకమనిక ఆల్ మేజర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఫయాజ్ అలీ అన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి సౌదీ ఎయిర్లైన్స్ విమానంలో 80 మందితో కూడిన ఉమ్రా యాత్రికుల బృందం పవిత్ర మక్కా మసీదులను నగర సందర్శనానికి ఆదివారం బయలుదేరారు. ప్రముఖులతో కూడిన ఈ బృందానికి మహమ్మద్ ఫయాజ్ అలీ ప్రత్యేక వసతులు కల్పించారు. పవిత్ర మక్క మదీనా నగరాలను సందర్శించేందుకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఇస్లామిక్ మతస్తులు బయలుదేరారు. విమానాశ్రయం వద్ద యాత్రికులకు వారి కుటుంబ సభ్యులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆల్ మేజర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఫయాజ్ అలీ మాట్లాడుతూ, సర్వశక్తివంతమైన అల్లా భగవంతుడు అపారమైన కృప ఆహ్వానం లేనిదె ఎవరు అయినా పవిత్ర సన్నిధిని చేరుకోలేరని మతపెద్దలు స్పష్టం చేశారు మక్కా మదీనా వంటి పవిత్ర పుణ్యక్షేత్రాలు దర్శించుకోవాలంటే అక్కడ ప్రార్థనలు చేయాలంటే దైవ అనుగ్రహం ఎంతో కీలకమని అన్నారు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ వైద్యులు ఇంజనీర్లు సాఫ్ట్వేర్ ఉద్యోగులు వ్యాపారవేత్తలు యాత్రలో పాల్గొంటున్నారని సూచించారు వీరంతా పవిత్రమైన మక్కాలో దాదాపు 15 రోజులతో పాటు ప్రత్యేక ఉపాసన దీక్షలు నిరంతరం దైవ చింతనతో ప్రార్ధనలు చేస్తున్నట్లు వెల్లడించారు దైవ దర్శనానికి వెళుతున్న యాత్రికులకు ఎలాంటి చిన్న అసౌకర్యం కలవకుండా వారి ప్రార్థనలకు ప్రశాంతంగా వాతావరణం ముగిసేలా తమ బృందం క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తుందని అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఫెరారీ కారు బీభత్సం



హైదరాబాద్‌లోని సంపన్నులు నివసించే జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున ఓ లగ్జరీ కారు బీభత్సం సృష్టించింది. వేగంగా దూసుకొచ్చిన ఫెరారీ కారు అదుపుతప్పి ఓ అపార్ట్‌మెంట్ గేటును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని, అయితే కారులో ఉన్నవారు దానిని అక్కడే వదిలేసి పరారయ్యారని అధికారులు తెలిపారు. ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 5లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఫోర్ట్ వ్యూ అపార్ట్‌మెంట్స్ గేటును కారు ఢీకొట్టడంతో అది పూర్తిగా ధ్వంసమైంది. సుమారు రూ. 3.50 కోట్లకు పైగా విలువ చేసే ఫెరారీ రోమా కారు ముందు భాగం కూడా నుజ్జునుజ్జయింది. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్, అందులోని ఇతర వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మద్యం మత్తులో అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కారులో ఎంతమంది ఉన్నారనేది తెలుసుకునేందుకు సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ధ్వంసమైన కారును టోయింగ్ వాహనం సహాయంతో పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## కొత్తపేటలో ఘనంగా యేసు క్రీస్తు రక్షణ సువార్త సభ






**కొత్తపేట,జులై 12, (ప్రజావినికిడి):** క్రైస్తు చర్చ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం కొత్తపేట,నాగోల్ రోడ్డులోని మోహన్ నగర్ చౌరస్తాలో ఉన్న క్రైస్ట్ చర్చిలో యేసు క్రీస్తు రక్షణ సువార్త సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు విశ్వాసులు, సంఘ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం సభకు వచ్చిన వారందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యాకోపదేశకులు బ్రదర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, మనుషులందరూ పాపం చేయడం వల్లే మరణం ఈ లోకంలోకి వచ్చిందని బైబిల్ బోధిస్తోందన్నారు. పాప క్షమాపణ కోసం యేసుక్రీస్తు సిలువపై మరణించి మానవాళికి రక్షణ మార్గాన్ని చూపించారని చెప్పారు. మరణ భయంతో,చీకటి జీవనంలో ఉన్న ప్రజలు దేవుని వైపు తిరిగి శాశ్వత జీవాన్ని పొందాలనే ఉద్దేశంతో ఈ రక్షణ సువార్త సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయడమే సభ ప్రధాన లక్ష్యమని వివరించారు. వ్యాకోపదేశకులు బ్రదర్ దేవ ప్రసాద్ మాట్లాడుతూ, ఏ ఒక్కరూ నశించకుండా అందరూ రక్షింపబడి దేవుని రాజ్యానికి వారసులు కావాలన్నదే ఈ సభ ఉద్దేశమన్నారు. నేటి యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, తల్లిదండ్రులు, సమాజం,దేవుని వాక్యానికి లోబడేలా ఆధ్యాత్మిక చైతన్యం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. దేవుని వాక్యం తమ జీవితాల్లో మార్పు తీసుకువచ్చిందని, అదే మార్పును మరెందరికో అందించాలనే సంకల్పంతో ఈ సేవ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, విశ్వాసులు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం హాజరైన వారందరికీ విందు భోజనాలు అందించారు.

## మధుర గానానికి వీడ్కోలు

**ప్రభుత్వ లాంఛనాలతో ఎస్. జానకి అంత్యక్రియలు -అంతిమయాత్రలో కన్నీరుమున్నీరైన అభిమానులు**





**మైసూరు క్రైమ్, జూలై 12,( (ప్రజావినికిడి):** భారతీయ సినీ సంగీత ప్రపంచాన్ని తన మధుర స్వరంతో ఆరు దశాబ్దాల పాటు అలరించిన గానకోకిల ఎస్. జానకికి ఆదివారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మైసూరు సమీపంలోని ఆమె ఫామ్‌హౌస్‌లో కుటుంబ సభ్యులు, బంధువులు, సినీ ప్రముఖులు, అభిమానుల సమక్షంలో అంత్యక్రియలు జరిగాయి. చివరిసారి తమ అభిమాన గాయనిని చూసేందుకు వేలాదిగా అభిమానులు తరలివచ్చి భావోద్వేగానికి గురయ్యారు. అంతకుముందు ఆమె పార్థివదేహాన్ని మైసూరులోని మహారాజా కళాశాల మైదానంలో ప్రజల సందర్శనార్థం సాయంత్రం వరకు ఉంచారు. సినీ, రాజకీయ, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో పార్థివదేహాన్ని ఫామ్‌హౌస్‌కు తరలించి ప్రభుత్వ గౌరవాలతో అంత్యక్రియలు నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి ఎస్. జానకి కన్నుమూయడంతో భారతీయ సినీ సంగీత ప్రపంచం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గత కొంతకాలంగా వయోభారంతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె ఇటీవల తన కుమారుడి మరణంతో తీవ్ర మనోవేదనకు గురయిన ఆమె తీవ్ర ఒత్తిడికి గురై చివరికి తుది శ్వాస విడిచారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో జన్మించిన ఎస్. జానకి చిన్ననాటి నుంచే సంగీతంపై ఆసక్తి పెంచుకుని శాస్త్రీయ సంగీతంలో శిక్షణ పొందారు. ఆమె ప్రతిభను గుర్తించిన సంగీత దర్శకులు సినీ రంగంలో అవకాశం కల్పించారు. 1950ల చివర్లో సినీ గానరంగంలో అడుగుపెట్టిన ఆమె, అనంతరం ఆరు దశాబ్దాల పాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీతో పాటు పలు భారతీయ భాషల్లో వేలాది పాటలు ఆలపించి అరుదైన రికార్డులు సృష్టించారు. కె.వి. మహదేవన్, ఎం.ఎస్. విశ్వనాథన్, చక్రవర్తి, ఇళయరాజా, ఎం.ఎం. కీరవాణి తదితర ప్రముఖ సంగీత దర్శకుల స్వరాల్లో ఆమె ఆలపించిన ఎన్నో గీతాలు నేటికీ సంగీతాభిమానులను అలరిస్తూనే ఉన్నాయి. మధురమైన గానంతో కోట్లాది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఎస్. జానకి మరణం భారతీయ సినీ సంగీతానికి తీరని లోటు. ఎస్పీ బాలసుబ్రమణ్యం తో ఎస్ జానకి పాడిన వేలాది పాటలు సినీ చరిత్రలో ఓ మైలురాళ్లుగా నిలిచాయి.

# డివైడర్ ఢీకొని యువకుడు మృతి



**శంషాబాద్, (ప్రజావినికిడి): జులై 12** బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న డివైడర్ ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మహబూబ్నగర్ జిల్లా, రాజ్పూర్ మండల్, గుండ్లపొట్లపల్లి గ్రామానికి చెందిన ఉరాడి బాలకృష్ణ వయస్సు 32, సైదాబాద్ నుండి బైక్ (టీఎస్ 06 ఈ ఎక్స్ 9572 ) నడుపుకుంటూ తన సొంత గ్రామమైన గుండ్ల పొట్లపల్లి గ్రామానికి ఫంక్షన్ కి వెళ్లి తిరిగి సైదాబాద్ కి వెళుతుండగా మార్గమధ్యలో మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల జాతీయ రహదారి 44 వద్ద రహదారిపై బైక్ అదుపుతప్పి రోడ్డుకు పక్కన ఉన్న డివైడర్ కు ఢీకొని తలకు మరియు కుడి మోచేతి వద్ద బలమైన రక్త గాయాలు తగిలి బాలకృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇట్టి విషయంపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోగలరని ఫిర్యాదు చేయగా, ఇట్టి విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతుల భూములు లాక్కుంటే సహించేది లేదు

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**శంషాబాద్, (ప్రజావినికిడి):** శంషాబాద్ కేంద్రలోని బహదూర్ గూడ లో భూముల రక్షణ కోసం రైతులు చేపట్టిన ధర్నాకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పూర్తి సంఘీభావం ప్రకటించారు.ఏడు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న నిరుపేద రైతుల భూములను ప్రభుత్వ పథకాల పేరుతో లాక్కోవాలని చూస్తే సహించేది లేదని, సిపిఐ ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడ గ్రామంలో భూవివాదం ముదిరింది. తమ జీవనాధారమైన సాగుభూములను కాపాడుకునేందుకు స్థానిక రైతులు చేపట్టిన ధర్నా శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించారు. బాధితులకు పార్టీ తరఫున పూర్తి సంఘీభావం ప్రకటించిన ఆయన, రైతులకు న్యాయం జరిగే వరకు సిపిఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. బహదూర్ గూడ గ్రామానికి చెందిన రైతులు దాదాపు 70 నుండి 75 సంవత్సరాల కాలంగా ఈ భూములను నమ్ముకుని సాగు చేసుకుంటున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు ఏవో సాకులు వెతుకుతూ,ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించడం ఎంతమాత్రం సహజ న్యాయం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ రికార్డులను మొదటి నుంచి పరిశీలించాలని, అవి భూస్వాముల పేరిట ఉన్నాయా లేదా దశాబ్దాలుగా సాగులో ఉన్న నిరుపేద రైతుల పేరిట ఉన్నాయా అనే నిజాన్ని గమనించాలని అధికారులకు సూచించారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ లోపాలు, అవకతవకల కారణంగా అనేక భూముల్లో గందరగోళం నెలకొందని కూనంనేని ధ్వజమెత్తారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ తప్పులను సరిదిద్ది రైతులకు హక్కులు కల్పించాల్సింది పోయి, ప్రభుత్వ పథకాల పేరు చెప్పి భూములను లాక్కునేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. రికార్డుల్లో అనుభవదారుల కాలమ్‌ను పరిశీలించి క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.బలవంతంగా రైతుల నోరు కొట్టి భూములు లాక్కోవాలని చూస్తే సిపిఐ ఊరుకోదని, బాధితుల పక్షాన నిలబడి ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. రైతులు తమ ఆందోళనలను క్రమం తప్పకుండా, శాంతియుతంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. అవసరమైతే ఈ వ్యవహారంలో న్యాయపరంగా ప్రభుత్వంతో తలపడడానికైనా సిద్ధమేనని, కోర్టుల ద్వారా పోరాడి అయినా సరే రైతుల భూములను వారికే ఇప్పిస్తామని కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. సందర్భంగా రైతులు మాట్లాడుతూ,మా తాతలు తండ్రుల 70, 80 సంవత్సరాల నుండి ఈ భూమికి టాక్సీలు కడుతూ వచ్చారన్నారు, వారికి జీవన ఆధారంగా ఉన్న ఈ భూమి ఎవరికీ ఇవ్వమని రైతులకు తేల్చి చెప్పేశామన్నారు. ఈ భూమి లో పండ్లు, పువ్వులు పండించుకొని జీవనం సాగిస్తున్నామని అన్నారు. గతంలో అధికారులు ఈ భూమి సర్వే నెంబర్లు తప్పుడగా వేసి ప్రభుత్వానికి తప్పుడు సమాచారాన్ని అందించి ఈ భూమి ప్రభుత్వ భూమిగా చూపిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని యువకులు ఉద్యోగాలు రాక గ్రామంలోని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని రైతులకు భూ పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు,ఆర్ యాదగిరి,నర్రగిరి, బహదూర్ గూడ గ్రామ పెద్దలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశాఖలో భూప్రకంపనలు రిక్టర్ స్కేల్‌పై 4.5 తీవ్రత నమోదు




**విశాఖ:** ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో (ఆది వారం) తెల్లవారుజామున 4.5 తీవ్రతతో భూక ంపం సంభవించింది. నగరంలోని పలు ప్రాం తాల్లో భూమి కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కాకి నాడకు 225 కి.మీ దూరంలో బంగాళా ఖాతంలో 10 కి.మీ లోతులో భూకంప కేంద్రా న్ని అధికారులు గుర్తించారు.సాగర నగరం విశాఖలో ఒక్కసారిగా అలజడి, ఈ తెల్లవారు జామున జనం బయటకు పరుగులు తీశారు. భూ ప్రకంపనలు వణుకు పుట్టించాయి. ఇంట్లో అప్పుడప్పుడే నిద్ర నుంచి లేస్తున్న వారు కొందరు, వాకింగ్ కోసం బయటకు వెళ్లిన వారు మరి కొంతమంది భయభ్రాంతులకు గురయ్యారు. రాష్ట్ర తీరప్రాంతంలో ఈ తెల్లవారు జామున భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. బంగాళాఖాతంలో భూకంపం కారణంగా విశాఖ నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో భూమి కొన్ని సెకన్ల పాటు కంపించింది. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.5గా నమోదైంది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ నివేదిక ప్రకారం, ఈ తెల్లవారుజామున 5 గంటల 6 గంటల సమయంలో బంగాళాఖాతం లో భూకంపం సంభవించింది.కాకినాడకు తూర్పు దిక్కున సుమారు 225 కిలోమీటర్ల దూరంలో, సముద్ర గర్భంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు శాస్త్రవేత్తలు నిర్ధారించారు. భూకంప ప్రభావంతో విశాఖలోని , అప్పుఘర్, పెద్దవాల్తేరు, గాజువా ర, ఆరిలోవ, మంగళపాలెం సహా పలు ప్రాం తాల్లో సూమారు 7 సెకన్ల పాటు భూమి స్వల్పం గా కంపించింది. అయితే భూ ప్రకంపనలతో ఎక్కడా ఎలాంటి నష్టం సంభవించలేదు. దీంతో పీల్చుకున్నారు.బంగాళాఖాతంలో భూకంపం - విశాఖ, కాకినాడ తీర ప్రాంతాల్లో ప్రకంపనలు తెల్లవారుజామున 5:06 గంటల సమయంలో సుమారు 7 సెకన్ల పాటు కంపించిన భూమిరిక్టర్ స్కేలుపై 4.5 తీవ్రతగా నమదు చేసిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీకా కినాడకు తూర్పున 225 కిలోమీటర్ల దూరంలో, 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తింపువిశాఖలోని అప్పుఘర్, పెదవాల్తేరు, గాజువాక, ఆరిలోవ, మంగళపాలెం ప్రాంతాల్లో ప్రకంపనలుభూకంపం రాకకు కారణం ఇదే : మనం నివసిస్తున్న భూమి మూడు పొరలుగా ఉంటుంది. పై పొరను భూ పటలం (), లోపలి పొర భూ కేంద్రం , ఈ రెమనం నివసిస్తున్న భూమి మూడు పొరలుగా ఒడింటి మధ్య పొరను భూ ప్రావారం () అంటారు. భూ పటలం మనకు కనిపించే భూమి పై పొర. ఇది ఇది రాళ్లు, నేలలతో కూడి ఉంటుంది. భూ ప్రావారం వేడి, దట్టమైన రాతితో కూడి ఉంటుంది. ఇది ఎక్కువ మందంగా ఉంటుంది. ఇక భూ కేంద్రం ఇది ఇనుము, నికెల్ లోహాలతో ఉంటుంది. భూ పటలంలోని టెక్టోనిక్ ప్లేట్లు నిరంతరం కదులుతూ ఒకదానితో ఒకటి ఢీకొంటాయి. అలా ఢీకొట్టడం వల్ల విడుదలైన శక్తి ఉపరితలంపై ప్రకంపనలు సృష్టిస్తుంది. భూకంపాల రాకకు ఇదే కారణం.

# బీసీ విద్యార్థుల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది



**వత్సవాయి/ఎన్టీఆర్ జిల్లా, జులై 12 :** బీసీ విద్యార్థుల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఏపీ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. సన్నబియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. డైట్ ఛార్జీల బిల్లులు 10 శాతం పెంచబోతున్నామని తెలిపారు. బీసీ బిడ్డలకు రుచికరమైన, కడుపు నిండేలా భోజనం అందిస్తున్నామని చెప్పుకొచ్చా రు. బీసీ విద్యార్థులు అత్యున్నత స్థానాల్లో నిలవాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఉద్ఘాటించారు. (ఆదివారం) వత్సవాయి మండ ల కేంద్రంలో మంత్రి సవిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వత్సవాయి ఎంజేపీ గురుకుల పాఠశాలలో పీ-4 విధానంలో రూ.75 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్, డార్మెటరీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్, మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాటా ్లడారు.సీఎం చంద్రబాబు ఆశయాన్ని కొనసాగిస్తూ. పీ 4 విధానంలో వత్సవాయి ఎం జేపీ స్కూల్‌ను అభివృద్ధి చేసిన ఎన్ఆర్ఐ చిరు మామిళ్ల రాంబాబు దంపతులను అభి మంది దాతలకు స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసించారు. దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావుది అని తెలిపారు.

# రాజధాని అమరావతిపై గొడ్డలి పార్టీ విష ప్రచారం చేస్తోంది



**అమరావతి:** రాజధాని అమరావతి అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ (గొడ్డలి పార్టీ) ఇప్పటికీ కుట్రలు కొనసాగిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు ఆరోపించారు. రాజధాని అభివృద్ధికి 99.5 శాతం మంది రైతులు భూములు స్వచ్ఛందంగా ఇచ్చారని, భూములు ఇవ్వని అరశాతం మంది రైతులను అడ్డం పెట్టుకుని అమరావతిపై విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా సీఆర్డీఏ సీడ్ యాక్సెస్ రోడ్ నిర్మాణం, భూసేక రణ వంటి అంశాలపై మీడియా సమావేశంలో నక్కా ఆనంద బాబు పలు వాస్తవాలను తెలియజేశారు.ఈ సందర్భంగా నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ.. సీఆర్డీఏ చేపట్టిన ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారమే జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే వైసీపీ వ్యవహరిస్తోందని ఆనంద బాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు అమరావతి అభివృద్ధిని అడ్డుకునేందుకు తప్పుడు ఆరోపణలు, ఫిర్యాదులు చేసిన గొడ్డలి పార్టీ.. 2019 నుంచి 2024 వరకు మూడు రాజధానుల పేరుతో రాజధానిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పడంతో ఆ పార్టీ 11 అసెంబ్లీ స్థానాలకు పరిమితమైందని, కూటమి ప్రభుత్వం అమరావతే రాష్ట్ర రాజధాని అని పార్లమెంటులో స్పష్టం చేసినా వైసీపీ వైఖరిలో మార్పు రాలేదని అన్నారు.

# రూ.790 కోట్లతో మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులకు శ్రీకారం



**సత్యసాయి జిల్లా:** హిందూపురం, పెనుగొండ, మడకశిర నియోజకవర్గాల రైతులకు ఎంతో కీలకమైన మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, హిందూపురం ఎమ్మె ల్యే నందమూరి బాలకృష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.790 కోట్ల వ్యయంతో చేపడు తున్న ఈ పనులు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు సాగునీటి సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. మడకశిర బ్రాంచ్ కెనాల్ హిందూపురం, పెనుగొండ, మడకశిర నియోజకవర్గాల రైతులకు వరప్రదాయినిగా మారనుందని చెప్పారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక కృషి వల్లే ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరై, నేడు పనులు ప్రారంభించే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. రాయలసీమ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. 2014--19 మధ్య తమ ప్రభుత్వం రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేసిందని గుర్తుచేశారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే కేటాయించి రాయలసీమకు అన్యాయం చేసిందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రాష్ట్రవ్యాప్తం గా సాగునీటి రంగంలో రూ.25 వేల కోట్లు ఖర్చు చేశామని, అందులో రాయలసీమకే రూ.12,900 కోట్లు, అంటే మొత్తం వ్యయంలో 51 శాతం నిధులు కేటాయించినట్లు వెల్లడిం చారు. హంద్రీ--నీవా కాలువ పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించిన మం త్రి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.3,800 కోట్లు వెచ్చించి 728 కిలోమీటర్ల దూరంలోని కుప్పం వరకు కృష్ణా జలాలను తీసుకెళ్లిన ఘనత తమ ప్రభు త్వానిదేనని అన్నారు.కృష్ణా జలాలను తీసుకెళ్లిన ఘనత తమ ప్రభు రాయల సీమను అభివృద్ధి పథంలో నడిపించేందుకు గతంలో ఎన్టీఆర్, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# ఏపీలో బుల్లెట్ రైలు - అమరావతి హైదరాబాద్ కేవలం 70 నిమిషాలే



**అమరావతి:** బుల్లెట్ రైలులో హైదరాబాద్ నుంచి అమరావతికి 70 నిమిషాల్లోనే చేరుకోవచ్చని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. బెంగళూ రుకు 2.35 గంటలు, పుణెకు 123 నిమిషాలు, చెన్నైకు 3 గంటల్లో చేరుకోవచన్నారు. దేశీయం గా సాంకేతిక రంగం సరికొత్త ఆవిష్కరణలతో దూసుకుపోతోందని, వికసిత భారత్-2047 స్వప్నాన్ని సాకారం చేయడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఐటీ, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, రైల్వే రంగాలు విప్లవాత్మక పురోగతి సాధిస్తున్నాయని పేర్కొన్నారు.శనివారం హైదరాబాద్‌లో 'వికసిత్ భారత్-2047- సాంకేతికత పాత్ర' అంశంపై ఐటీ పరిశ్రమ వర్గాలతో మంత్రులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. 'ముంబయి-అహ్మదాబాద్ మధ్య మొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టు నిర్మాణం అత్యంత వేగంగా సాగుతోంది. ప్రధాని మోదీ దేశవ్యాప్తం గా మరో 7 బుల్లెట్ రైలు కారిడార్లను మంజూరు చేశారు. ఇందులో 3 హైదరాబాద్ దక్కించుకుంది.హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, పుణె నగరాలకు బుల్లెట్ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. హైదరాబాద్ నుంచి అమరావతికి 70 నిమిషాలు, బెంగళూరుకు 2.35 గంటలు, పుణెకు 123 నిమిషాలు, చెన్నైకు 3 గంటల్లోనే చేరుకోవచ్చు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్‌లో రూ.880 కోట్లు దక్కాయి' అని వివరించారు.అమరావతి మీదు గానే హైస్పీడ్ రైల్ కారిడార్ : బుల్లెట్ రైళ్లు పరుగులు పెట్టేందుకు నిర్మించనున్న హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ రాజధాని అమరావతి మీదుగానే వెళ్లనుంది. అమరావతికి కొంత దూరంలో రావెల వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించనుండగా దానికి అనుకొని హైస్పీడ్ రైల్ కారిడార్ ఎలైన్‌మెంట్ ఉండాలని కొంతకాలం క్రితం సీఎం చంద్రబాబు సూచించారు. ఈ మేరకు ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ తయారీకి నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ సిద్ధమైంది.అయితే విమానాశ్రయానికి అనుకొని ఎలైన్‌మెంట్ ఖరారు చేస్తే ఆ కారిడార్ రాజధాని నగరానికి, విజయవాడకు దూరమైపోతుంది. విమానా శ్రయం సమీపం నుంచి గుంటూరు వైపు వెళ్లాల్సి ఉంటుందని గుర్తించారు. దీంతో రాజధాని నగరానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో మొదట నిర్దేశించినట్లు అమరావతి మీదుగానే కారిడార్ వెళ్లేలా ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సూచించింది.760.09 కిలోమీటర్లు, 18 స్టేషన్లు : హైదరాబాద్-అమరావతి-చెన్నై కారిడార్ తెలంగాణ, ఏపీ, తమిళనాడుల్లో కలిపి మొత్తం 760.09 కిలోమీటర్లు ఉంటుంది. 18 స్టేషన్లు నిర్మిస్తారు. తెలంగాణలో 180.32 కిలోమీటర్లు కాగా, హైదరాబాద్, శంషాబాద్, భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి వద్ద స్టేషన్లు నిర్మిస్తారు. ఏపీలో 518.54 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. ఇందులో దాచేపల్లి మొదటి స్టేషన్ అవుతుంది. ఆ తర్వాత అమరావతి, గుంటూ రు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, తిరుపతి స్టేషన్లు నిర్మిస్తారు.

# వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున అరెస్టు.



**గుంటూరు:** వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. గుం టూరులోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీ సులు అదుపు లోకి తీసుకున్నారు. ఈ సందర్భ ంగా వారు తెలంగాణ పోలీసులం అని కుటుం బసభ్యులకు చెప్పారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నాగార్జున యాదవ్‌ను పోలీసులు తీసుకెళ్లారు. దీనిపై అడగ్గా.. నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇస్తామని పోలీసులు తెలిపారు. కాగా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుం డానే నాగార్జున యాదవ్‌ను అరెస్టు చేశారని కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు.ఇటీవల ఓ లైవ్ డిబేట్‌లో నాగార్జున యాదవ్ సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ఒక జొమాటో డెలివరీ బాయ్ అని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక ప్రభుత్వ జీవో చదవడం కూడా రాదని.. కనీసం ఎమ్మెల్యేగా కూడా పనికిరాడని విమర్శించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే నాగార్జున యాదవ్‌ను అరెస్టు చేసి ఉంటారని తెలుస్తోంది.




## భారత ఆర్చరీ టీమ్ కు సీఎం చంద్రబాబు అభినందనలు

మాడ్రిడ్‌లో జరిగిన ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-4లో మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో రజత పతకం సాధించిన భారత జట్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. జట్టు సభ్యులైన జ్యోతి సురేఖ వెన్నం, పృథికా ప్రదీప్, చికిత తానిపర్తిలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ బిడ్డ జ్యోతి సురేఖ వెన్నం అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తుండటం మాకు గర్వకారణం. ఆమె మన రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. 'ఎపెక్స్ 2036' ద్వారా జ్యోతి సురేఖ వంటి మరెందరో ఛాంపియన్లను తీర్చిదిద్దుతాం. భారత జట్టు మరిన్ని విజయాలు సాధించాలి" అని ఆకాంక్షించారు. రాష్ట్ర క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూడా భారత మహిళల ఆర్చరీ జట్టును అభినందించారు. సెమీ ఫైనల్స్‌లో దక్షిణ కొరియాను ఓడించి ఫైనల్‌కు చేరడం గొప్ప విజయమని, రజత పతకం గెలవడం భారత ఆర్చరీ ప్రతిభకు నిదర్శనమని అన్నారు. మరోవైపు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసి లార్డ్స్ ఆనర్స్ బోర్డ్‌పై స్థానం సంపాదించిన తొలి మహిళా క్రికెటర్‌గా నిలిచిన క్రాంతి గౌడ్‌ను అభినందించారు. ఆమె అద్భుత ప్రదర్శనతో దేశం గర్వపడేలా చేసిందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.




## డబ్బు గుంజేందుకే నా పరువు తీశారు: పంజాబ్ కింగ్స్ ప్లేయర్

ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ క్రికెటర్ శశాంక్ సింగ్ తనపై, తన కుటుంబంపై ఇటీవల నమోదైన కేసుపై తాజాగా స్పందించాడు. సెలబ్రిటీగా తనకున్న పేరును దెబ్బతీసి, డబ్బు గుంజేందుకే ఓ వ్యక్తి తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సంచలన ఆరోపణలు చేశాడు. తనపై దాడి జరిగిందంటూ ఓ వంట మనిషి పెట్టిన కేసు పూర్తిగా కట్టుకథ అని, ఇది పరువు తీసి డబ్బు రాబట్టేందుకు పన్నిన కుట్ర అని సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ పోస్ట్ ద్వారా వివరించాడు. గత నెలలో భోపాల్‌లోని తమ నివాసంలో పనిచేసే వంట మనిషిపై దాడి చేసి, ఫోన్ లాక్కున్నారని శశాంక్ సింగ్, ఆయన తండ్రి, రిటైర్డ్ స్పెషల్ డీజీపీ శైలేష్ సింగ్‌పై రతిబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలను శశాంక్ పూర్తిగా ఖండించాడు. "నిజానిజాలు తెలుసుకోకుండా వేలమంది నన్ను దూషించారు. ఒక నిరుపేదను కొట్టిన వ్యక్తిగా నన్ను చిత్రీకరించారు. ఈ ఘటన నన్ను మార్చేసింది, జీవితాంతం గుర్తుంచుకునే పాఠాలు నేర్పింది" అని ఆవేదన వ్యక్తం చేశాడు. తమ వద్ద పనికి చేరిన వ్యక్తి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండేదని, ఇంట్లో తిరుగుతూ ఫొటోలు తీసి ఇతరులకు పంపేవాడని శశాంక్ తెలిపాడు. దీంతో మూడో రోజే అతడిని పనిలో నుంచి పంపించేశామని, అప్పుడు అతను ఆరోగ్యంగానే వెళ్లాడని స్పష్టం చేశాడు. "ఆ తర్వాత అతడు తీవ్రంగా గాయపడినట్లు వీడియోలో చూసి మేం షాక్ అయ్యాం. పోలీసు రికార్డుల ప్రకారం అతనిపై అప్పటికే హత్యాయత్నం, గృహ చౌర్యం, దాడి, బెదిరింపులు, ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కేసులు సహా మొత్తం 9 ఎఫ్ఐఆర్‌లు నమోదై ఉన్నాయి. తన గుర్తింపును దాచుకోవడానికి మూడు వేర్వేరు పేర్లు వాడుతున్నాడు" అని శశాంక్ వెల్లడించాడు. ఒక తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా తనపై ఒత్తిడి తెచ్చి, డబ్బు రాబట్టుకోవాలన్నదే అతని ప్రణాళిక అని తాను నమ్ముతున్నానని శశాంక్ పేర్కొన్నాడు.

## లార్డ్స్ మైదానంలో చరిత్ర సృష్టించిన భారత బ్యాటర్ యస్తికా భాటియా




భారత మహిళా వికెట్ కీపర్-బ్యాటర్ యస్తికా భాటియా చరిత్ర సృష్టించింది. ప్రఖ్యాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో టెస్ట్ సెంచరీ సాధించిన తొలి మహిళా క్రికెటర్‌గా ఆమె సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో మూడో రోజైన ఆదివారం యస్తికా ఈ అరుదైన ఘనతను అందుకుంది. ఇంగ్లండ్ తో ఏకైక టెస్టులో లంచ్ విరామానికి 91 పరుగులతో క్రీజులో ఉన్న యస్తికా, తిరిగి ఆట మొదలయ్యాక ఏమాత్రం ఒత్తిడికి గురికాలేదు. ఇంగ్లండ్ పేసర్ ఇస్సీ వాంగ్ బౌలింగ్‌లో వరుసగా రెండు ఫోర్లు బాది, ఆపై కవర్స్ దిశగా సింగిల్ తీసి తన తొలి అంతర్జాతీయ శతకాన్ని పూర్తి చేసుకుంది. 145 బంతుల్లో 12 ఫోర్ల సహాయంతో ఆమె ఈ సెంచరీని నమోదు చేసింది. సెంచరీ పూర్తికాగానే యస్తికా భావోద్వేగంతో మైదానంలో మోకాళ్లపై కూర్చొని పిచ్‌ను ముద్దాడింది. స్టేడియంలోని ప్రేక్షకులంతా లేచి నిలబడి చప్పట్లతో ఆమెను అభినందించారు. కెరీర్‌ను ప్రమాదంలో పడేసిన మోకాలి (ఏసీఎల్) గాయం నుంచి కోలుకొని ఈ ఇంగ్లండ్ పర్యటనతోనే యస్తికా అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేసింది. ఈ చారిత్రక ఇన్నింగ్స్‌తో తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకుంది. ఆట ప్రారంభమైన తొలి బంతికే లారెన్ బెల్ వేసిన బంతి వికెట్లను తాకినా బెయిల్స్ కింద పడకపోవడంతో యస్తికా అదృష్టవశాత్తు బతికిపోయింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అద్భుత ఇన్నింగ్స్ ఆడింది. ఇదే మ్యాచ్‌లో ఐదు వికెట్ల ప్రదర్శనతో ఇప్పటికే లార్డ్స్ ఆనర్స్ బోర్డుపై చోటు సంపాదించిన తన సహచర క్రీడాకారిణి క్రాంతి గౌడ్ సరసన యస్తికా కూడా చేరింది.






## హోరాహోరీ పోరులో స్విస్‌ను చిత్తు చేసిన అర్జెంటీనా.. సెమీస్‌కు దూసుకెళ్లిన మెస్సీ టీమ్

ఫిఫా వరల్డ్ కప్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం హోరాహోరీగా సాగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో స్విట్జర్లాండ్‌పై అదనపు సమయంలో 3-1 తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో అట్లాంటాలో జరగనున్న సెమీ ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి ఇంగ్లండ్‌తో తలపడేందుకు అర్హత సాధించింది. కాన్సాస్ సిటీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆరంభం నుంచే అర్జెంటీనా ఆధిపత్యం ప్రదర్శించింది. ఆట 10వ నిమిషంలో కెప్టెన్ లియోనెల్ మెస్సీ అందించిన అద్భుతమైన క్రాస్‌ను అలెక్సిస్ మాక్ అలిస్టర్ హెడర్‌తో గోల్‌గా మలిచి జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. అయితే, స్విట్జర్లాండ్ అంత సులభంగా లొంగలేదు. 67వ నిమిషంలో డాన్ ఎండోయె గోల్ చేసి స్కోరును 1-1తో సమం చేశాడు. మ్యాచ్ 72వ నిమిషంలో కీలక మలుపు తిరిగింది. డైవ్ చేసినందుకు వీడియో అసిస్టెంట్ రిఫరీ (వీఏఆర్) సమీక్ష తర్వాత స్విస్ ఆటగాడు బ్రీల్ ఎంబోలోకు రెండవ ఎల్లో కార్డ్ చూపడంతో రిఫరీ అతడిని మైదానం నుంచి పంపించేశారు. దీంతో స్విట్జర్లాండ్ 10 మంది ఆటగాళ్లతోనే పోరాడాల్సి వచ్చింది. నిర్ణీత సమయంలో మరో గోల్ నమోదు కాకపోవడంతో మ్యాచ్ అదనపు సమయానికి దారి తీసింది. అదనపు సమయంలో అర్జెంటీనా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఆట 112వ నిమిషంలో జూలియన్ అల్వారెజ్ 25 గజాల దూరం నుంచి కొట్టిన శక్తివంతమైన షాట్ నేరుగా గోల్ పోస్టులోకి దూసుకెళ్లడంతో అర్జెంటీనా 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత ఇంజ్యూరీ టైమ్‌లో లౌటారో మార్టినెజ్ మరో గోల్ చేసి 3-1తో అర్జెంటీనా విజయాన్ని ఖాయం చేశాడు. ఈ ఓటమితో 1954 తర్వాత తమ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన స్విట్జర్లాండ్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. వరల్డ్ కప్‌లో అర్జెంటీనా ప్రయాణం అంత సులభంగా సాగలేదు. రౌండ్ ఆఫ్ 16లో కేప్ వెర్డేపై, ఆ తర్వాత ఈజిప్టుపై కూడా కఠిన పోరాటంతోనే నెగ్గింది. మరోవైపు నార్వేను అదనపు సమయంలో ఓడించి ఇంగ్లండ్ సెమీస్‌కు చేరుకుంది. దీంతో జులై 15న అర్జెంటీనా, ఇంగ్లండ్ మధ్య జరగనున్న సెమీ ఫైనల్ పోరుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మరో సెమీ ఫైనల్‌లో స్పెయిన్, ఫ్రాన్స్ జట్లు తలపడనున్నాయి.

## వరుస ఓటముల ఎఫెక్ట్: గంభీర్ కోచింగ్ బృందంపై వేటుకు రంగం సిద్ధం?

టీ20 ప్రపంచ ఛాంపియన్ టీమిండియా వరుస ఓటములతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఐర్లాండ్, ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లలో ఘోర పరాజయాలు ఎదురుకావడంతో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సహాయక సిబ్బంది భవిష్యత్తు సందిగ్ధంలో పడింది. మంగళవారం నుంచి ఇంగ్లండ్‌తో ప్రారంభం కానున్న వన్డే సిరీస్ తర్వాత కోచింగ్ బృందంలో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. గత నెల ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌ను 0-2తో కోల్పోయిన భారత్, శనివారంతో ముగిసిన ఇంగ్లండ్ సిరీస్‌ను ఏకంగా 0-4తో చేజార్చుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో, 2024లో గంభీర్ ఎంపిక చేసుకున్న అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డెస్కాటే, బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తమ పదవుల నుంచి తప్పుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. సుదీర్ఘ ప్రయాణాల పట్ల టెన్ డెస్కాటే ఆందోళన వ్యక్తం చేస్తుండగా, మరోవైపు ఓ ఐపీఎల్ ఫ్రాంచైజీతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, మోర్కెల్ తన భవిష్యత్తుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. వీరిద్దరితో బీసీసీఐ చర్చలు జరుపుతోంది. వీరితో పాటు, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ పదవి కూడా ప్రమాదంలో పడింది. ఇటీవలి కాలంలో జట్టు ఫీల్డింగ్ ప్రమాణాలు పడిపోవడంపై బీసీసీఐ అసంతృప్తితో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్‌తో సహా ఈ కోచింగ్ బృందం బీసీసీఐతో 2+1 సంవత్సరాల ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ ఓటముల నేపథ్యంలో హెడ్ కోచ్ గంభీర్ (2027 వన్డే ప్రపంచకప్ వరకు కాంట్రాక్ట్) పదవిపై కూడా మీడియాలో చర్చ జరుగుతున్నప్పటికీ, ప్రస్తుతానికి మార్పులన్నీ సహాయక సిబ్బందికే పరిమితం అయ్యేలా కనిపిస్తున్నాయి.




## అన్ని విభాగాల్లోనూ భారత్‌ను ఇంగ్లాండ్ చిత్తు చేసింది: దినేష్ కార్తీక్ సంచలన వ్యాఖ్యలు!

ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత టీ20 జట్టుకు ఎదురైన ఘోర పరాభవంపై మాజీ క్రికెటర్లు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఐదో టీ20లోనూ 56 పరుగుల తేడాతో ఓడిపోయిన భారత్.. 0-4తో సిరీస్‌ను ఇంగ్లాండ్‌కు సమర్పించుకుంది. ఈ ఘోర పరాజయంపై భారత మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ దినేష్ కార్తీక్ స్పందిస్తూ.. ప్రస్తుత టీ20 ప్రపంచ ఛాంపియన్ అయిన భారత్‌ను, ఇంగ్లాండ్ జట్టు ఆటలోని ప్రతి విభాగంలోనూ పూర్తిగా ఆధిపత్యం ప్రదర్శించి ఓడించిందని విమర్శించాడు. 'స్కై స్పోర్ట్స్ క్రికెట్ టాక్ షో'లో దినేష్ కార్తీక్ మాట్లాడుతూ.. "ఈ సిరీస్‌లోకి అడుగుపెట్టే ముందే భారత జట్టు మానసికంగా కాస్త బలహీనమైన స్థితిలో ఉంది. అయితే ప్రపంచ ఛాంపియన్లయిన భారత్‌పై ఇంగ్లాండ్ ప్రదర్శించిన తీరు అమోఘం. ఆటలోని ప్రతి విభాగంలోనూ వారు టీమిండియాను పూర్తిగా వెనక్కి నెట్టారు. దీన్ని బట్టి చూస్తే వారు ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి ఎంత అర్హులో అర్థమవుతోంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఇంగ్లాండ్ చూపించిన దూకుడు నన్ను ఎంతగానో ఆకట్టుకుంది" అని కొనియాడాడు. మరోవైపు ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ సైతం తమ జట్టు ప్రదర్శనను ప్రశంసించాడు. న్యూజిలాండ్ చేతిలో టెస్ట్ సిరీస్ ఓడిపోయిన ఒత్తిడిని హ్యారీ బ్రూక్ (కెప్టెన్), బ్రెండన్ మెకల్లమ్ (కోచ్) ద్వయం టీ20 ఫార్మాట్‌కు అస్సలు తీసుకురాలేదని చెప్పాడు. "ఎంతో ప్రతిభావంతమైన భారత జట్టును ఇంగ్లాండ్ క్లీన్ స్వీప్ చేసిన విధానం అద్భుతం. ఇప్పుడు ఇంగ్లాండ్ ప్రపంచ నంబర్ వన్ జట్టుగా నిలిచింది. ఇకపై అందరి దృష్టి ఇంగ్లాండ్‌ను ఓడించడం పైనే ఉంటుంది. కాబట్టి వారు ఈ ఫేవరెట్ ట్యాగ్‌ను ఎంజాయ్ చేయాలి" అని మోర్గాన్ పేర్కొన్నాడు.

# ఉదయం లేవగానే ముఖానికి ఉమ్మి రాస్తా..



సినీరంగంలో హీరోహీరోయిన్స్ తమ లుక్స్, ఫిట్నెస్ పై ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. ముఖ్యంగా సీనియర్ తారలు ఇప్పుడు వర్కవుట్స్ పై ఫోకస్ పెట్టారు. ఇదిలా ఉంటే.. సినిమా ఇండస్ట్రీలో మోస్ట్ గ్లామరస్ అండ్ ఫ్లాలెస్ స్కిన్ ఉన్న హీరోయిన్లలో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఒకరు. తెలుగులో ఈ అమ్మడుకు ఉన్న క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. నార్త్ నుంచి సౌత్ వరకు దాదాపు అందరు అగ్ర హీరోల సరసన నటించిన ఈ ముద్దుగుమ్మ... ఇప్పుడు ఓటీటీల్లో ఎక్కువగా వెబ్ సిరీస్ చేస్తుంది. అంతేకాకుండా అటు యాడ్స్ ద్వారా బిజీగా ఉంటుంది. అయితే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి దశాబ్దాలు దాటిన ఈ అమ్మడు అందం ఏమాత్రం తగ్గడం లేదు. ఇప్పటికీ కుర్ర భామలకు పోటీగా ఫిట్నెస్, లుక్స్ మెయింటైన్ చేస్తుది. అయితే ఈ అమ్మడు అందం వెనుక ఉన్న రహస్యం ఏంటా అని అభిమానులు ఎప్పుడూ ఆరా తీస్తూనే ఉంటారు. అయితే తాజాగా తమన్నా తన స్కిన్ కేర్ రొటీన్‌కు సంబంధించి రివీల్ చేసిన ఒక ఇంట్రెస్టింగ్ అండ్ షాకింగ్ న్యూస్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది.ముఖంపై వచ్చే పింపుల్స్ (మొటిమలు), మచ్చలను తగ్గించుకోవడానికి తమన్నా ఎవరూ ఊహించని ఒక వింత చిట్కాను పాటిస్తుందట. అదేంటంటే.. ఆమె తన ముఖ రక్షణ కోసం సొంత లాలాజలాన్ని (ఝుశ్రీఱఙు) ఫేస్‌పై అప్లై చేస్తుందట! వినడానికి కొంచెం వింతగా ఉన్నా ఇది నిజం. సహజంగా ఉదయాన్నే నిద్ర లేవగానే నోట్లో ఉండే లాలాజలంలో ఎన్నో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయని నమ్ముతారు. ముఖంపై మొటిమలు ప్రారంభ దశలో ఉన్నప్పుడు, రాత్రి పడుకునే ముందు లేదా ఉదయాన్నే లాలాజలాన్ని ఆ పింపుల్స్‌పై రాస్తే అవి త్వరగా తగ్గిపోతాయని కొందరి అభిప్రాయం. ఇప్పుడు తమన్నా కూడా ఇదే ప్రాచీన, సహజసిద్ధమైన పద్ధతిని ఫాలో అవుతూ తన చర్మాన్ని మొటిమల బారి నుంచి కాపాడుకుంటున్నట్లు సమాచారం.సాధారణంగా సెలబ్రిటీలు అనగానే వేలకు వేలు ఖరీదు చేసే బ్యూటీ ప్రొడక్ట్స్, కెమికల్ ట్రీట్‌మెంట్స్ వాడుతుంటారని అందరూ అనుకుంటారు. కానీ మిల్కీ బ్యూటీ ఇలాంటి ఒక హోమ్ రెమెడీని ఫాలో అవ్వడం చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ఖర్చు లేని ఈ నేచురల్ టిప్ వల్లే తమన్నా స్కిన్ అంత గ్లోయింగ్‌గా, మచ్చలు లేకుండా మెరిసిపోతుందేమో అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# జానకమ్మ చివరి కోరిక అదే..



లెజెండరీ గాయని ఎస్. జానకి గారి మృతితో సినీరంగంలో విషాదచాయలు అలుముకున్నాయి. కొన్నిరోజుల క్రితం ఆమె కోడుకును కోల్పోయారు. దీంతో తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు. మరోవైపు వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె.. శనివారం సాయంత్రం మైసూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఉండగా గుండెపోటు వచ్చింది. దీంతో తుదిశ్వాస విడిచారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఎస్ జానకి గారు మాట్లాడుతూ... తన జీవితంలోని వివిధ కోణాలను, వ్యక్తిగత నమ్మకాలను, ఆధ్యాత్మిక అన్వేషణను, సంగీత ప్రపంచంపై తన లోతైన ఆలోచనలను పంచుకున్నారు. ఆమె కట్టు, బొట్టు విషయంలో తీసుకున్న నిర్ణయాలపై ప్రశ్నించగా, తన ప్రియమైన వ్యక్తిని కోల్పోయిన తర్వాత రంగు చీరలు, జరీతో కూడిన వస్త్రాలు ధరించడం మానేసినట్లు తెలిపారు. అప్పటి నుండి కేవలం తెలుపు రంగు వస్త్రాలనే ధరిస్తున్నట్లు, సిల్క్ చీరలు కూడా కట్టడం లేదని చెప్పారు. అలాగే, గతంలో తాను పెద్ద బొట్టు పెట్టుకునేదాన్నని, దానికి ఒక విలువ ఉండేదని, అయితే ప్రస్తుతం బొట్టు పెట్టుకోవడానికి ఇష్టపడటం లేదని, తను లేనప్పుడు దానికి విలువ లేదని ఆమె భావిస్తున్నారని వివరించారు.జానకి గారికి ఈ వయసులో ఉన్న కోరికల గురించి అడగగా, తనకు ఏ కోరికలు లేవని, నిండైన జీవితాన్ని చూశానని తెలిపారు. అయితే, "నేను ఎవరు?" అని తెలుసుకోవాలనే ఆకాంక్ష మాత్రమే తనకు మిగిలిందని ఆమె స్పష్టం చేశారు. ప్రతి మనిషి తెలుసుకోవాల్సింది ఇదేనని, మనం ఈ దేహం కాదని, మనలో ఉండే పరమాత్మను తెలుసుకోవాలని ఆమె తెలిపారు. ఈ దేహం ఒక కారణంతో వస్తుందని, కానీ నిజమైన మన అస్తిత్వం పరమాత్మలోనే ఉందని ఆమె విశ్వసించారు. ఈ జ్ఞానం లభిస్తే ఇంక జీవించాల్సిన అవసరం ఉండదని, అది తెలిసే వరకు ఈ దేహాన్ని కాపాడమని ప్రార్థించాలన్నారు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ఆలస్యం చేయకుండా ప్రతి మనిషి

# లెనిన్?లో భాగ్యశ్రీ అక్క పాత్రలో నటించిన ఈ అమ్మాయి ఎవరో తెలుసా..



అక్కినేని అఖిల్ హీరోగా వచ్చిన లేటెస్ట్ మూవీ 'లెనిన్' బాక్సాఫీస్ వద్ద థియేటర్లలో సూపర్ రన్ అవుతోంది. ఈ సినిమాలో అఖిల్ పర్ఫార్మెన్స్, హీరోయిన్‌గా భాగ్యశ్రీ భోర్సే నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. మొదటి రోజే ఈ చిత్రం రూ.16.7 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతుంది. ఇక ఇప్పుడు శనివారం, ఆదివారాల్లో ఈ మూవీ కలెక్షన్స్ మరింత పెరిగే ఛాన్స్ ఉందని అంటున్నారు సినీవిశ్లేషకుల. చాలా కాలం తర్వాత అఖిల్ ఖాతాలో మొదటి సారి సాలిడ్ హిట్ పడింది. శనివారం ఈ మూవీ సక్సెస్ మీట్ నిర్వహించింది చిత్రయూనిట్. అయితే, ఈ సినిమాలో హీరోయిన్ భాగ్యశ్రీ కంటే ఎక్కువగా అందరి దృష్టిని ఆకర్షిస్తూ, కథను ఊహించని మలుపులు తిప్పిన ఒక కీలక పాత్ర ఉంది. అదే హీరోయిన్ అక్క 'వైదేహి' క్యారెక్టర్!సినిమా చూసి థియేటర్ల నుంచి బయటకు వస్తున్న ఆడియన్స్ అంతా.. ఆ వైదేహి పాత్రలో నటించిన అమ్మాయి ఎవరబ్బా అని గూగుల్‌లో తెగ వెతికేస్తున్నారు. ఎందుకంటే ఆ క్యారెక్టర్‌తో సినిమాలో వచ్చే రెండు పెద్ద ట్విస్ట్‌లు ప్రేక్షకులను షాక్‌కు గురిచేస్తున్నాయి. దీంతో ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి తెగ ప్రయత్నిస్తున్నారు మేకర్స్. ఇంతకీ ఈ వైదేహి పాత్రలో నటించిన బ్యూటీ ఎవరో తెలుసా. ఆమె మరెవరో కాదు.. పక్కా తెలుగమ్మాయి శ్రావణి కృష్ణవేణి రెడ్డి గుంతబిల్లు. శ్రావణి కెరీర్ తొలినాళ్లలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, పలు షార్ట్ ఫిలిమ్స్ ద్వారా తన టాలెంట్ నిరూపించుకుంది. ఒకవైపు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే, సినిమాపై ఉన్న ప్యాషన్‌తో ఆడిషన్స్ ఇస్తూ అవకాశాల కోసం ప్రయత్నించింది. ఈ క్రమంలోనే గతేడాది విడుదలైన 'లవ్ రెడ్డి' సినిమాలో హీరోయిన్‌గా నటించి, తన ఎమోషనల్ యాక్టింగ్‌తో విమర్శకుల ప్రశంసలు అందుకుంది.ఇప్పుడు 'లెనిన్' సినిమాలో కేవలం హీరోయిన్ అక్కగానే కాకుండా, కథను మలుపు తిప్పే అత్యంత ప్రాధాన్యత ఉన్న పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించింది. ఈ సినిమాతో పాటు ప్రస్తుతం కిరణ్ అబ్బవరం నిర్మిస్తున్న 'గువ్వల చెరువు ఘాట్'

# క్షణ క్షణం ఉత్కంఠ.. జనాలు తెగ చూస్తున్న సైకలాజికల్ థ్రిల్లర్..



ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఒక యాక్షన్ థ్రిల్లర్ డ్రామా తెగ వైరలవుతుంది. ఆ సినిమా పేరు అనలి. ఈ మూవీ ప్రస్తుతం ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ఒక తల్లి తన బిడ్డను రక్షించుకోవడానికి పడే తపన, చేసే పోరాటమే ఈ సినిమా ముఖ్య కథాంశం. థ్రిల్లర్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక విభిన్నమైన అనుభూతిని అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది.'జాన్సి' అనే ఒక సామాన్యమైన మహిళ, ఆమె ఎనిమిదేళ్ల చిన్నారి ఒక ఊహించని ప్రమాదకరమైన పరిస్థితిలో చిక్కుకుంటారు. ఒక భయంకరమైన రాత్రి వేళ ముగ్గురు క్రూరమైన వ్యక్తులు వారిని వేటాడుతుంటారు. ఆ ముగ్గురు హంతకుల బారి నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి ఆ తల్లి ఎలాంటి సాహసాలు చేసింది? తన తెలివితేటలు, మనోధైర్యంతో ఆ రాత్రిని ఎలా దాటగలిగింది? అనేదే సినిమా. సింధియా లూర్డే (జఎత్ష్ట్రఱఖు ౕాశీబతీసవ) ప్రధాన పాత్ర అయిన జాన్సిగా అద్భుతమైన నటనను కనబరిచారు. ఒకవైపు భయం, మరోవైపు బిడ్డను రక్షించుకోవాలనే పట్టుదలను ఆమె తన నటనతో పండించారు.'జాన్సి' అనే ఒక సామాన్యమైన మహిళ, ఆమె ఎనిమిదేళ్ల చిన్నారి ఒక ఊహించని ప్రమాదకరమైన పరిస్థితిలో చిక్కుకుంటారు. ఒక భయంకరమైన రాత్రి వేళ ముగ్గురు క్రూరమైన వ్యక్తులు వారిని వేటాడుతుంటారు. ఆ ముగ్గురు హంతకుల బారి నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి ఆ తల్లి ఎలాంటి సాహసాలు చేసింది? తన తెలివితేటలు, మనోధైర్యంతో ఆ రాత్రిని ఎలా దాటగలిగింది? అనేదే సినిమా. సింధియా లూర్డే (జఎత్ష్ట్రఱఖు ౕాశీబతీసవ) ప్రధాన పాత్ర అయిన జాన్సిగా అద్భుతమైన నటనను కనబరిచారు. ఒకవైపు భయం, మరోవైపు బిడ్డను రక్షించుకోవాలనే పట్టుదలను ఆమె తన నటనతో పండించారు.నెగెటివ్ పాత్రల్లో కబీర్ దుహాన్ సింగ్, శక్తి వాసు (ౕాష్ట్రుఙ్ప్ష్ట్రఱ ఖుంబ) తమ నటనతో మెప్పించారు. దినేష్ దేనా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. సర్వైవల్ థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ దృష్ట్యా, ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ మూవీ మంచి వీక్షక ఆదరణను సొంతం చేసుకుంది. హిందీ, తమిళ వెర్షన్లతో పాటు దక్షిణాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా నిలిచిందినెగెటివ్ పాత్రల్లో కబీర్ దుహాన్ సింగ్, శక్తి వాసు (ౕాష్ట్రుఙ్ప్ష్ట్రఱ ఖుంబ) తమ నటనతో మెప్పించారు. దినేష్ దేనా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. సర్వైవల్ థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ దృష్ట్యా, ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ మూవీ మంచి వీక్షక ఆదరణను సొంతం చేసుకుంది. హిందీ, తమిళ వెర్షన్లతో పాటు దక్షిణాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా నిలిచింది







# అయ్యగారే నెంబర్ వన్

అక్కినేని అఖిల్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ లెనిన్. డైరెక్టర్ మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో అఖిల్ సరసన భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించింది. శుక్రవారం జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీ ఉదయం నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. ఈ క్రేజీ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ సినిమాను చూసేందుకు అడియన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ఇక మొదటి రోజే ఈ సినిమాకు ఊహించని స్థాయిలో కలెక్షన్స్ వచ్చాయి. తాజాగా ఈ మూవీ బాక్సాఫీస్ లెక్కలు అధికారికంగా ప్రకటించారు మేకర్స్. సినిమాకు వస్తున్న రెస్పాన్స్ గురించి చెబుతూ.. చిత్ర నిర్మాణ సంస్థ లెనిన్ మూవీ వరల్డ్ వైడ్ కలెక్షన్స్ అధికారిక పోస్టర్ రిలీజ్ చేసింది.లెనిన్ సినిమా మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.16.7 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. అఖిల్ కెరీర్ లోనే ఎంట్రీ ఇచ్చి పదేళ్లు పూర్తైనా ఇప్పటివరకు సరైన హిట్టు పడలదనే వెలితిని ఈ సినిమా తుడిచేసింది. సినిమా ప్రారంభం నుంచే అఖిల్ పర్ఫార్మెన్స్, స్క్రీన్ ప్లే ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ చిత్రానికి జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్, ఇంటర్వెల్ ట్విస్టులు ప్రేక్షకులను ఆద్యంతం మెప్పిస్తున్నాయి. ఇక ఇప్పుడు రెండవ శనివారం, ఆదివారం కావడంతో ఈ సినిమా వసూళ్లు మరింత పెరగడం ఖాయమని తెలుస్తోంది. ముఖ్యంగా ఈచిత్రానికి ప్రధాన బలం స్క్రీన్ ప్లే అని సినీ విశ్లేషకులు అంటున్నారు. పక్కా మాస్ ఎలిమెంట్స్, స్క్రీన్ ప్లేతో విమర్శకులను మెప్పించాడు డైరెక్టర్ మురళీ కిషోర్ అబ్బూరి. ప్రస్తుతం ఈ మూవీ థియేటర్లలో దూసుకుపోతుంది.

# 50 ఏళ్ల వయసులోనూ పాతికేళ్ల కుర్రాడిలా..



షూటింగ్స్ లేనప్పుడు ఆయన రోజువారీ జీవితం ఎలా ఉంటుంది, ఆయన ఫిట్‌నెస్ వెనుక ఉన్న రహస్యాలు ఏమిటో ఒక ఇంటర్వ్యూలో ఆయనే స్వయంగా పంచుకున్నారు. సుమంత్ తనకు ఉదయం వేళలంటే చాలా ఇష్టమని, తాను 'మార్నింగ్ పర్సన్' అని చెప్పారు. షూటింగ్ లేని రోజుల్లో ఉదయం 6:30 నుండి 7:30 గంటల మధ్యలో నిద్ర లేస్తారు. నిద్ర లేవగానే ఆయన చేసే మొదటి పని తనకోసం తానే స్వయంగా రెండు కప్పుల టీ తయారు చేసుకోవడం. ఆ టీలో పాలు, చక్కెర చాలా తక్కువగా ఉండేలా చూసుకుంటారు.టీ కప్పుతో తన ఇంటి తోటలోకి వెళ్లి, ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా మొక్కలను, ఆకులను చూస్తూ దాదాపు రెండు గంటల సమయం గడుపుతారు. కోవిడ్ లాక్‌డౌన్ సమయం నుండి ఆయనకు ఈ గార్డెనింగ్ హాబీగా మారిందని, ఇది తన తాతగారైన అక్కినేని నాగేశ్వరరావు గారి నుండి వచ్చి ఉండవచ్చని సుమంత్ గుర్తుచేసుకున్నారు.టీ కప్పుతో తన ఇంటి తోటలోకి వెళ్లి, ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా మొక్కలను, ఆకులను చూస్తూ దాదాపు రెండు గంటల సమయం గడుపుతారు. కోవిడ్ లాక్‌డౌన్ సమయం నుండి ఆయనకు ఈ గార్డెనింగ్ హాబీగా మారిందని, ఇది తన తాతగారైన అక్కినేని నాగేశ్వరరావు గారి నుండి వచ్చి ఉండవచ్చని సుమంత్ గుర్తుచేసుకున్నారు.ఉదయం ప్రశాంతత తర్వాత సుమంత్ ప్రతిరోజూ క్రమం తప్పకుండా రెండు గంటల పాటు జిమ్‌లో వర్కవుట్ చేస్తారు. ఈ వర్కవుట్ సమయంలో బోర్ కొట్టకుండా వెయిట్స్ లిఫ్ట్ చేస్తూనే ఏదైనా సినిమా, షో లేదా పాడ్‌కాస్ట్ వినడం ఆయనకు అలవాటు. ఇక ఆహారం విషయానికి వస్తే, సుమంత్ హోమ్ ఫుడ్ (ఇంటి వంట) తినడానికే ఇష్టపడతారు.ఉదయం ప్రశాంతత తర్వాత సుమంత్ ప్రతిరోజూ క్రమం తప్పకుండా రెండు గంటల పాటు జిమ్‌లో వర్కవుట్ చేస్తారు. ఈ వర్కవుట్ సమయంలో బోర్ కొట్టకుండా వెయిట్స్ లిఫ్ట్ చేస్తూనే ఏదైనా సినిమా, షో లేదా పాడ్‌కాస్ట్ వినడం ఆయనకు అలవాటు. ఇక ఆహారం విషయానికి వస్తే, సుమంత్ హోమ్ ఫుడ్ (ఇంటి వంట) తినడానికే ఇష్టపడతారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613